**WANTED**

జిల్లాల వారీగా ఉమ్మడి జిల్లా బ్యూరోలు/ జిల్లా స్టాఫ్ రిపోర్టర్ / మండల రిపోర్టర్లు కావలెను.

తెలంగాణ అస్తిత్వానికి మార్గదర్శిగా, ప్రజా గొంతుకగా మీ ముందుకు వస్తున్న "వారధి తెలుగు దినపత్రిక" లో పనిచేయుటకు ఉమ్మడి జిల్లా బ్యూరోలు/ జిల్లా స్టాఫ్ రిపోర్టర్/మండల రిపోర్టర్లు ను ఆహ్వానిస్తోంది. అనుభవం, తెలుగు భాషపై పట్టు ఉన్న వారు.. ఆసక్తి గల వారు సంప్రదించవచ్చు.

సంప్రదించాల్సిన నెంబర్లు:
9492580091

Facebook.varadhinews

# విశ్వ వారధి

తెలుగు దిన పత్రిక

www.varadhinews.com

సంపుటి:1
సంచిక:34
సోమవారం,
07.10.2024

# కాంగ్రెస్ సర్కారు రైతులను మోసం చేసింది

- ఎన్నికల హామీలు ఏ ఒక్కటీ నెరవేర్చలేదు
- ఈ దసరాకు అలాయ్-బలాయ్ తీసుకుంటూ ఈ పని చేయండి
- రాష్ట్ర యువతకు మాజీ మంత్రి హరీష్ సూచన



**వారధి, స్టేట్ బ్యూరో:**
తెలంగాణ ప్రభుత్వంపై మాజీమంత్రి, బీఆర్ఎస్ ఎమ్మెల్యే హరీష్ రావు తీవ్రస్థాయిలో ఫైరయ్యారు. ట్విట్టర్ వేదికగా విమర్శనాస్త్రాలు సంధించారు. ఎన్నికల ముందు ఇచ్చిన ఏ ఒక్క హామీని పూర్తిగా నెరవేర్చలేదని చెప్పారు. కాంగ్రెస్‌కు ఓటు వేయాలని గ్రామాల్లో ప్రచారం చేసిన యువత కాంగ్రెస్ మోసాన్ని గుర్తించాలన్నారు. తమ భవిష్యత్తును నమ్మి ఓటేస్తే.. కాంగ్రెస్ ప్రభుత్వం మోసం చేసిందని దుయ్యబట్టారు. ఈ సందర్భంగా యువతకు కీలక సూచన చేశారు. ఈ దసరాకు అలాయ్‌బలాయ్‌తో పాటుగా కాంగ్రెస్ చేసిన మోసాల గురించి చర్చించుకోవాలన్నారు. 'గత ఏడాది దసరా సందర్భంగా కాంగ్రెస్ ఇచ్చిన ఆరు గ్యారెంటీలను నమ్మి తమ భవిష్యత్తు కోసం

2 లో




# సికింద్రాబాద్ టు గోవా

- వారంలో రెండు రోజులు స్పెషల్ ట్రైన్
- ప్రారంభించిన కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి
- స్లీపర్ క్లాస్ టికెట్ ధర రూ.440

2 లో



# ఎన్ని అడ్డంకులొచ్చినా.. మూసీ ప్రక్షాళన చేసి తీరుతా

- బీఆర్ఎస్ నేతలు ప్రజలను రెచ్చగొడుతున్నారు
- మూసీ ప్రజలు ఎప్పటికీ మురికిలోనే ఉండాలా..?
- కేటీఆర్, హరీష్, ఈటల వారం రోజులు అక్కడుంటే తెలుస్తుంది
- ఈటల చొక్కా మారినా బీఆర్ఎస్ వాసనలు పోలే
- విమర్శలు మాని నిర్వాసితులకు ఏం చేయాలో సలహాలివ్వండి
- ప్రజలు నిరాశ్రయులవుతారని ప్రాజెక్టులు కట్టకుండా ఉంటారా..?
- అవసరమైతే నిర్వాసితుల కోసం 10వేల కోట్లు అప్పు చేస్తాం
- 90 రోజుల్లోనే 30వేల ఉద్యోగాలిచ్చాం
- డిసెంబర్ 9న టీచర్ల నియామకపత్రాలు ఇస్తాం
- విపక్షాలపై సీఎం రేవంత్ రెడ్డి ఆగ్రహం

“ ఎన్ని అడ్డంకులొచ్చినా.. ఎవరు అడ్డుపడినా మూసీ ప్రక్షాళన చేసి సుందరంగా తీర్చిదిద్దుతామని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. హైదరాబాద్ శిల్పకళా వేదికలో ఆదివారం నాడు ఏర్పాటు చేసిన కొలువుల పండుగ కార్యక్రమంలో పాల్గొన్న సీఎం రేవంత్ రెడ్డి.. ప్రభుత్వ ఉద్యోగాలకు సెలెక్ట్ అయిన 1635 మంది నియామక పత్రాలు అందజేశారు. ఈ క్రమంలోనే.. మూసీ ప్రాజెక్టుపై కీలక వ్యాఖ్యలు చేశారు. ప్రజలు నిరాశ్రయులవుతారని ప్రాజెక్టులు కట్టకుండా ఉంటారా అని సీఎం రేవంత్ రెడ్డి ప్రశ్నించారు. తెలంగాణలో నిర్మించిన మల్లన్నసాగర్, కొండపోచమ్మ, గంధమల్లు ప్రాజెక్టుల నిర్మాణం వల్ల ఎవరి భూములూ పోలేదా అని ప్రశ్నించారు. మల్లన్నసాగర్ పేరుతో అక్కడి రైతులను బలవంతంగా ఖాళీ చేయించారని రేవంత్ రెడ్డి ఆరోపించారు. మూసీ నిర్వాసితులకు మంచి స్థలంలో ఆశ్రయం కల్పిస్తామని మరోసారి స్పష్టం చేశారు. మూసీ పరివాహక ప్రాంతాల్లో ఉంటున్న ప్రజలు దశాబ్దాలుగా మురికిలోనే ఉండాలా.. అని రేవంత్ రెడ్డి నిలదీశారు. నిర్వాసితులను ఎలా ఆదుకోవాలో సలహాలు ఇవ్వండని ప్రతిపక్ష నేతలను అడిగారు సీఎం.



**వారధి, స్టేట్ బ్యూరో:**
నదుల పేర్లను చాలా మంది తమ పిల్లలకు పెట్టుకుంటారని గుర్తు చేసిన సీఎం రేవంత్ రెడ్డి.. గంగ, యమున, గోదావరి, కావేరి లాంటి చాలా నదుల పేర్లు తమ కుమార్తెలకు పెట్టుకుంటారని తెలిపారు. కానీ.. ఏ తండ్రి అయినా తమ కుమార్తెకు మూసీ నది పేరును పెట్టుకున్నారా అంటూ నిలదీశారు. మూసీ అంటే మురికి కూపమనే పేరు స్థిరపడిందని చెప్పుకొచ్చారు. ఎట్టి పరిస్థితుల్లో 55 కిలోమీటర్ల మేర మూసీ రివర్ డెవలప్‌మెంట్ ప్రాజెక్టును పూర్తి చేసి.. దేశానికే ఆదర్శంగా నిలబెడతామని రేవంత్ రెడ్డి చెప్పుకొచ్చారు.

**ఇది ఉద్యోగం కాదు.. భావోద్వేగం**
ఉద్యోగుల కళ్లల్లో సంతోషం చూడాలనే దసరా కంటే ముందే నియామక పత్రాలు ఇస్తున్నామంటూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పేర్కొన్నారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వం ఉద్యోగాల భర్తీని ఏళ్ల కొద్దీ సాగదీసిందంటూ రేవంత్ దుయ్యబట్టారు. నియమకాల ప్రక్రియను నోటిఫికేషన్ల దశలోనే కొన్నేళ్ల పాటు నిలిచిపోయేలా చేశారని మండిపడ్డారు. మార్పు రావాలి, కాంగ్రెస్ గెలవాలన్న ఆలోచనతో గతంలో తాను చేపట్టిన "విద్యార్థి నిరుద్యోగ జంగ్ సైరన్"కు యువత మద్దతిచ్చినట్లు గుర్తు చేసుకున్నారు. కేసీఆర్ కుటుంబ సభ్యులకు ఉద్యోగాలు పోతేనే పేదలకు ఉద్యోగాలు వస్తాయని ఆరోజు చెప్పానని.. తాను చెప్పినట్లే కేసీఆర్ ఉద్యోగం పోయిందని.. ఇప్పుడు పేదలకు ఉద్యోగాలు

2 లో



## త్వరలో కొత్త రెవెన్యూ చట్టం

- పదేళ్ల ప్రజల బాధలకు ముగింపు
- తహశీల్దార్ల బదిలీలు అప్పుడే
- మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి

3 లో



## అమెరికా పర్యటనకు మంత్రి జూపల్లి

- ఐమెక్స్ వాణిజ్య ప్రదర్శలో పాల్గొననున్న మంత్రి
- పర్యాటక రంగంలో భారీ పెట్టుబడులే లక్ష్యం

2 లో



## పేదల అభ్యున్నతే నా లక్ష్యం

- అధికారంలో ఉన్నా ప్రతిపక్షంలో ఉన్నా నాది ఒకే మాట
- మూసీ సుందరీకరణకు నేను వ్యతిరేకం కాదు
- బఫర్ జోన్ పేరిట పేదల ఇళ్ల కూలిస్తే ఊరుకోం
- మూసీ ప్రక్షాళనకు మీ యాక్షన్ ప్లాన్ ఏంటి..?
- ఈ కాంట్రాక్టును ఎవరికి ఇచ్చారు
- ఇళ్లు కోల్పోతున్న వారికి ప్రత్యామ్నాయం ఏంటి..?
- సీఎం రేవంత్‌కు ఎంపీ ఈటల బహిరంగ లేఖ

2 లో

## దసరాకు కేబినెట్ విస్తరణ..

- ఢిల్లీలో సీఎం రేవంత్ బిజీ బిజీ.. నేడు అధిష్టానంతో చర్చలు
- క్యాబినెట్‌లో 6 బెర్తులు ఖాళీ.. డజనకు పైగా నేతల పోటీ
- ప్రాతినిధ్యం లేని 4 జిల్లాలకు అవకాశం
- మిగిలిన వాటికి సామాజిక సమీకరణాల లెక్క

2 లో

## అమెరికాలోనూ బతుకమ్మ ముద్ర

- అధికారిక పండుగగా గుర్తింపు
- తెలంగాణ హెరిటేజ్ వీక్ పేరిట ప్రకటన
- అధికారిక ప్రకటనలిచ్చిన మేయర్లు, గవర్నర్లు
- హర్షం వ్యక్తంచేసిన తెలంగాణ ఎన్ఆర్ఐలు

2 లో



## చెన్నై ఎయిర్ షోలో తొక్కిసలాట

- స్పాట్‌లోనే నలుగురు మృతి
- వందలాది మందికి గాయాలు
- సహాయక చర్యలు చేపట్టిన అధికారులు

**వారధి న్యూస్, చెన్నై:**
తమిళనాడలో విషాదం చోటు చేసుకుంది. తొక్కిసలాట చోటు చేసుకుని పలువురు మృతిచెందారు. చెన్నైలోని మెరీనా బీచ్ లో ఆదివారం ఎయిర్ షో నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని

3 లో

## రూ.25 వేల కోట్లతో యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ స్కూల్స్

- ఏడాదికి రూ.5వేల కోట్ల ఖర్చు
- ఒక్కో స్కూలు 25 ఎకరాల్లో నిర్మాణం
- ఈ నెల 11న శంకుస్థాపన
- డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క
- విద్యార్థులకు ఇదే ప్రభుత్వ దసరా కానుక
- మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి

2 లో



విశ్వ వారధి
తెలుగు దిన పత్రిక
www.varadhinews.com



# ఎన్ని అడ్డంకులొచ్చినా.. మూసీ ప్రక్షాళన చేసి తీరుతా

**తరువాయిభాగం**
వస్తున్నాయన్నారు. కొన్నేళ్లుగా ఉద్యోగ నియామకాలు జరగక.. ఉపాధి అవకాశాలు లేక.. లక్షలాది మంది యువకులు నిరాశ చెందారని రేవంత్ రెడ్డి చెప్పుకొచ్చారు. తమ ప్రభుత్వం అధికారంలోకి రాగానే.. సంవత్సరాలుగా వాయిదా పడుతోన్న ప్రభుత్వ ఉద్యోగాలకు పరిష్కారం చూపించిందని చెప్పుకొచ్చారు. అధికారంలోకి వచ్చిన 90 రోజుల్లోనే 30 వేల ఉద్యోగాలు ఇచ్చి వారి తల్లిదండ్రుల కళ్లల్లో ఆనందం వెల్లివిరిసేలా చేశామన్నారు. ఈనెల 9న సాయంత్రం 4 గంటలకు ఎల్బీస్టేడియంలో 11,063 టీచర్ల ఉద్యోగ నియామక పత్రాలు అందించబోతున్నామని సీఎం రేవంత్ రెడ్డి చెప్పుకొచ్చారు.

**వందేళ్ల అనుభవం.. పదేళ్ల దుర్మార్గం**
టెక్నాలజీ లేని సమయంలోనే పెద్ద ప్రాజెక్టులు కట్టుకున్నాం. కాళేశ్వరం మీరే కట్టారు.. మీ కళ్ల ముందే కూలిపోయింది. కాళేశ్వరం ప్రాజెక్టుకు ఇప్పటికీ డీపీఆర్ లేదు. నాగార్జునసాగర్, శ్రీశైలం కట్టినవారిని ఆదర్శంగా తీసుకుంటారా? లేక కాళేశ్వరం కట్టిన వారిని ఆదర్శంగా తీసుకుంటారా? కాళేశ్వరం మీరే కట్టారు.. మీరున్నప్పుడే కూలిపోయింది. వందేళ్ల అనుభవం ఒకవైపు ఉంటే.. పదేళ్ల దుర్మార్గం మరో వైపు ఉందన్నారు. తెలంగాణ ఉద్యమం అనే ముసుగు వేసుకుని గత పదేళ్లు నేను గొప్ప అని అనుకున్నారు. కేసీఆర్ కు ఉన్న ముసుగు తొలగిపోయింది. మూసీని ప్రక్షాళన చేయొద్దా?. మూసీ నిర్వాసితులు బాగుపడొద్దా? మూసీ దుర్గంధం మధ్యలోనే అక్కడి వాళ్లు బతకాలా? మూసీ పరివాహక ప్రజలకు ఇండ్లు కట్టించి వారికి మంచి భవిష్యత్తును అందిద్దాం. ఎవరు అడ్డు వచ్చినా మూసీ రివర్ ఫ్రంట్ నిర్మాణాన్ని పూర్తి చేస్తామంటూ సీఎం రేవంత్ వ్యాఖ్యానించారు.



**ఈటలకు బీఆర్ఎస్ వాసనలు పోలే..**
'ముందురోజు కేసీఆర్, హరీశ్ రావు మాట్లాడితే.. ఆ తరువాత ఈటల వచ్చి మాట్లాడుతారు. మెడపట్టి గెంటేసిన దొంగల పక్కనే ఈటల నిలబడుతున్నారు. ప్రతీదానికి అడ్డుపడటం కాదు.. మూసీ బాధితులను ఎలా ఆదుకుందామో సలహాలు ఇవ్వండి. ఈటల అంగి మారింది కానీ.. వాసన మారలేదు. హరీష్, కేటీఆర్ మాట్లాడిందే ఈటల మాట్లాడుతున్నారు. ఈటల ఇప్పటికైనా పేదల వైపు నిలబడాలి. ఇలా వచ్చి అలా వెళ్లడం కాదు.. ధైర్యం ఉంటే కేసీఆర్, హరీష్, ఈటల మూసీ పరివాహక నివాసాల్లో వారం రోజులు ఉండండి. వాళ్ల కష్టాలు, బాధలు తెలుస్తాయి' అంటూ సీఎం హెచ్చరించారు. ప్రజలు ఇచ్చిన అవకాశాన్ని అందరం నిలబెట్టుకుందామని పిలుపునిచ్చారు. తెలంగాణ పునర్నిర్మాణంలో అందరూ భాగస్వాములు కావాలని రేవంత్ రెడ్డి పిలుపునిచ్చారు.



# సికింద్రాబాద్ టు గోవా

**వారధి, స్టేట్ బ్యూరో:**
చాలా రోజులుగా ఎదురుచూస్తున్న సికింద్రాబాద్ గోవా ట్రైన్ ఎట్టకేలకు ప్రారంభమైంది. కేంద్రమంత్రి కిషన్ రెడ్డి సికింద్రాబాద్ రైల్వే స్టేషన్‌లో ఈ ట్రైన్‌ను ఆదివారం ఉదయం ప్రారంభించారు. ఈ రైలు సికింద్రాబాద్ వాస్కోడగామా (గోవా) మధ్య రాకపోకలు సాగించనుంది. ఈ రైలు ప్రారంభంతో తెలుగు ప్రజలకు గోవా ప్రయాణం సులభంగా మారుతుందని కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి అభిప్రాయపడ్డారు.

**బుధ, శుక్ర వారాల్లో..**
సికింద్రాబాద్ నుంచి వాస్కోడిగామా వెళ్లే రైలు.. వారంలో రెండు రోజుల పాటు అందుబాటులో ఉంటుంది. బుధ, శుక్రవారాల్లో ఈ సర్వీసు అందుబాటులో ఉంటుందని రైల్వే అధికారులు వెల్లడించారు. ఉదయం 10 గంటలకు సికింద్రాబాద్ నుంచి బయల్దేరి.. మరుసటి రోజు ఉదయం 5.45 గంటలకు వాస్కోడిగామా చేరుకుంటుందని అధికారులు చెప్పారు.

**శని, ఆదివారాల్లో..**
వాస్కోడిగామా నుంచి సికింద్రాబాద్‌కు కూడా వారంలో రెండు రోజులు అందుబాటులో ఉంటుంది. గురు, శనివారాల్లో ఈ సర్వీసు అందుబాటులో ఉంటుంది. అక్కడ ఉదయం 9 గంటలకు ప్రారంభమై మరుసటి రోజు ఉదయం 6.20 గంటలకు సికింద్రాబాద్ చేరుకుంటుందని సౌత్ సెంట్రల్ రైల్వే అధికారులు వివరించారు.

**19 స్టాపులు..**
ఈ రైలుకు కాచిగూడ, షాద్‌నగర్, జడ్చర్ల, మహబూబ్‌నగర్, గద్వాల్, కర్నూలు సిటీ, డోన్, గుంతకల్, బళ్లారి, హోస్‌పేట, కొప్పల్, గడగ్, హుబ్బళ్లి, ధార్వాడ్, లోండా, క్యాసిల్‌రాక్, కులెం, సాన్వోర్డెమ్, మడగావ్ స్టేషన్లలో స్టాప్‌లు ఉన్నాయి. సికింద్రాబాద్ గోవా ట్రైన్‌లో ఫస్ట్ ఏసీ, సెకండ్ ఏసీ, థర్డ్ ఏసీ, స్లీపర్, జనరల్ సెకండ్ క్లాస్ కోచ్‌లు అందుబాటులో ఉన్నాయి. ఈ నెల 4వ తేదీ నుంచే టికెట్ల బుకింగ్‌కు అనుమతించారు.

# రూ.25 వేల కోట్లతో యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ స్కూల్స్

**వారధి, స్టేట్ బ్యూరో:**
రాష్ట్రంలో చాలా రెసిడెన్షియల్ స్కూళ్లకు సొంత భవనాలు లేవని ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క తెలిపారు. పేద విద్యార్థులకు ఉన్నతమైన విద్యను అందించాలని నిర్ణయించామని పేర్కొన్నారు. అందుకు శాసనసభ నియోజకవర్గానికో ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్ కట్టాలని నిర్ణయించామని వెల్లడించారు. దేశానికే ఆదర్శంగా తెలంగాణ రెసిడెన్షియల్ స్కూల్స్ ఉంటాయన్నారు. అంతర్జాతీయ ప్రమాణాలతో రెసిడెన్షియల్ స్కూల్స్ నిర్మిస్తున్నామని చెప్పారు. హైదరాబాద్‌లోని సచివాలయంలో యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూళ్ల ఏర్పాటుపై సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, మంత్రులు పొన్నం ప్రభాకర్, కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా డిప్యూటీ సీఎం మాట్లాడుతూ, 'ఇప్పటికే 20 నుంచి 22 స్కూళ్ల కోసం స్థలం సేకరించాము. దసరాలోపు రెసిడెన్షియల్ స్కూళ్లకు శంకుస్థాపన చేస్తాం. గురుకులాలు, రెసిడెన్షియల్ పాఠశాలలకు పెద్దఎత్తున నిధులు కేటాయిస్తున్నాం. రెసిడెన్షియల్ స్కూళ్లలో వసతులు సరిగా లేవు. రాష్ట్రంలో 1023 రెసిడెన్షియల్ స్కూళ్లు ఉన్నాయి. ప్రస్తుతం 650 రెసిడెన్షియల్ స్కూళ్లకు సొంత భవనాలు లేవు.' అని వివరించారు.



**ఈ నెల 11న శంకుస్థాపన**
అందుకే ఇంటిగ్రేటెడ్ స్కూళ్ల నిర్మాణానికి ఈ ఏడాది రూ.5 వేల కోట్లు ఖర్చు చేస్తామని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క తెలిపారు. కేవలం విద్యకే కాకుండా క్రీడలకు కూడా ప్రాధాన్యత ఇస్తామన్నారు. ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూళ్లకు ఈ నెల 11న శంకుస్థాపన చేస్తామని ప్రకటించారు. ఏడు నెలల్లో స్కూళ్ల నిర్మాణాలను పూర్తి చేస్తామని చెప్పారు. ఇందులో ఒక్కో స్కూలు నిర్మాణానికి రూ.25 కోట్లు ఖర్చు అవుతుందని అన్నారు. కుల, మతాలకు అతీతంగా అందరం ఒకటే అనేలా విద్యార్థులను తీర్చిదిద్దుతామని ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క వ్యాఖ్యానించారు.

**గత పదేళ్లు విద్యా వ్యవస్థ పూర్తి నిర్లక్ష్యం**
'ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూళ్ల ఏర్పాటు విప్లవాత్మక నిర్ణయం. అకడమిక్ ఇయర్ ప్రారంభంలోపే భవనాలు నిర్మించాలని సీఎం నిర్ణయించారు. బదిలీలు పూర్తి చేసి స్కూళ్లలో టీచర్లు అందుబాటులో ఉంచాం. గత పదేళ్ల విద్యా వ్యవస్థ నిర్లక్ష్యానికి గురైంది. గురుకులాల్లో 98 శాతం పాస్ పర్సెంటేజ్ ఉంది.' అని మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు.

**విద్యార్థులకు దసరా కానుక**
రాష్ట్ర ప్రభుత్వం నిర్మించ తలపెట్టిన ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూళ్లు విద్యార్థులకు దసరా కానుక అని మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి అన్నారు. ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూళ్ల ఏర్పాటు అందరికీ శుభవార్త అని హర్షం వ్యక్తం చేశారు. మంచి చేస్తుంటే ప్రతిపక్షాలకు కనిపించట్లేదని మండిపడ్డారు.



# పేదల అభ్యున్నతే నా లక్ష్యం

**వారధి, స్టేట్ బ్యూరో:**
ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి మల్కాజిగిరి ఎంపీ ఈటల రాజేందర్ బహిరంగ లేఖ రాశారు. అధికారంలో ఉన్నా ప్రతిపక్షంలో ఉన్నా పేదల అభ్యున్నతే లక్ష్యంగా తాను కొట్లాడే వ్యక్తినని లేఖలో పేర్కొన్నారు. హైడ్రా సంస్థకు, హైదరాబాద్ ముంపు గురికాకుండా చూసేందుకు, మూసీ ప్రక్షాళనకు, మూసీని కొబ్బరినీళ్లలా చేసేందుకు, ఎకలాజికల్ బాలన్స్ కాపాడడానికి, విదేశీ పక్షులు రావడానికి, చేపలు పెంచడానికి, పిల్లలు ఈతకొట్టేల చెరువులు తయారు చేయడానికి తాను వ్యతిరేకం కాదన్నారు. చెరువు కన్నతల్లి లాంటిదని కానీ హైదరాబాద్‌లో ఉన్న ఏ చెరువు కూడా పక్షులు, చేపలకు నిలయంలా లేదన్నారు. పదేళ్లున్న కేసీఆర్ మూసీ ప్రక్షాళన చేస్తానని చేయలేదని విమర్శించారు. మీరు మూసీ ప్రక్షాళన చేస్తానంటే అడ్డుకోమని, పట్టాభూములను కొనుక్కొని ఇల్లు కట్టుకొని ఉంటున్న వారిని బఫర్ జోన్ పేరుతో అక్రమంగా ఉంటున్నారని చిత్రీకరించడం దుర్మార్గం అన్నారు. బ్యూటిఫికేషన్ పేరిట మాల్స్ కట్టి పెద్దలకు కట్టబెట్టే ప్రయత్నం చేస్తారా, మూసీ ప్రక్షాళనకు మీ యాక్షన్ ప్లాన్ ఏంటని ప్రశ్నించారు.

**1.50 లక్షల కోట్లు ఎందుకు..?**
ఈ ప్రాజెక్ట్ కాంట్రాక్ట్ ఎవరికి ఇచ్చారు.. డీపీఆర్ ఉందా చెప్పాలన్నారు. ఇళ్లు కోల్పోతున్న వారికి ప్రత్యామ్నాయ ఏర్పాట్లు ఏంటి, కోట్ల రూపాయలు విలువ చేసే ఇళ్లు తీసుకొని డబుల్ బెడ్ రూం ఇల్లు ఇస్తా అంటే ఎలా అన్నారు. సబర్మతి నది ప్రక్షాళనకి 2 వేల కోట్లు, నమోగంగ ప్రాజెక్ట్‌కు 12 ఏళ్లలో రూ.22 వేల కోట్లు ఖర్చు పెడితే మూసీ ప్రక్షాళనకు లక్షా 50 వేల కోట్ల రూపాయలు ఎందుకు ఖర్చు అవుతాయో చెప్పాలన్నారు. ఈ ప్రాజెక్ట్ కాంట్రాక్ట్ ఎవరికి ఇచ్చారో, ఈ ప్రశ్నలన్నిటికీ సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు.
అంతకముందు ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి పలు సమావేశాల్లో మాట్లాడుతూ, మూసీ ప్రాజెక్టుపై ప్రతిపక్షాలు చేస్తోన్న రాద్ధాంతంపై అసహనం వ్యక్తం చేసిన విషయం తెలిసిందే. మూసీ నదీ ప్రక్షాళన విషయంలో ప్రభుత్వానికి సూచనలు ఇవ్వాలని సీఎం రేవంత్ కోరారు. సబర్మతి కట్టినప్పుడు చప్పట్లు కొట్టారని, ఈటల రాజేందర్ ఈ ప్రభుత్వానికి సూచనలు ఇవ్వొచ్చని తెలిపారు. కాగా ఈ మాటలకుగానూ స్పందించిన ఈటల, తాజాగా ముఖ్యమంత్రికి బహిరంగ లేఖ రాశారు.



# ఉచిత విద్యుత్ ఇస్తే.. బీజేపీకి ప్రచారం చేస్తా

- **పేదలకు బీజేపీ వ్యతిరేకం**
- **ఢిల్లీలో ప్రజాస్వామ్యం లేదు**
- **ప్రధాని మోడీకి అరవింద్ కేజ్రీవాల్ సవాల్**

**వారధి న్యూస్, న్యూఢిల్లీ:**
ఆమ్ ఆద్మీ పార్టీ (ఆప్) చీఫ్, ఢిల్లీ మాజీ సీఎం అరవింద్ కేజ్రీవాల్ ప్రధాని మోడీకి సవాల్ విసిరారు. ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికలకు ముందు బీజేపీ పాలిత రాష్ట్రాల ప్రజలకు ఉచిత విద్యుత్ అందిస్తే బీజేపీ కోసం తాను ప్రచారం చేస్తానని అన్నారు. 'జనతాకీ అదాలత్' పేరుతో ఆదివారం నిర్వహించిన బహిరంగ సభలో కేజ్రీవాల్ మాట్లాడారు. 'ఫిబ్రవరిలో జరిగే ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికలలోపు మొత్తం 22 బీజేపీ పాలిత రాష్ట్రాల్లో ఉచిత విద్యుత్ అందించాలని ప్రధాని మోడీకి నేను సవాల్ విసురుతున్నా. ఒకవేళ ఆయన అలా చేస్తే, నేను బీజేపీకి ప్రచారం చేస్తా' అని అన్నారు. కాగా, ఢిల్లీలో బస్ మార్షల్స్, డేటా ఎంట్రీ ఆపరేటర్లను తొలగించడంతోపాటు హోంగార్డుల జీతాలు నిలిపివేయడంపై కేజ్రీవాల్ మండిపడ్డారు. పేదలంటే బీజేపీకి వ్యతిరేకమని విమర్శించారు. ఢిల్లీలో ప్రజాస్వామ్యం లేదని, ఎల్జీ పాలనలో ఉందని ఆయన ఆరోపించారు. మరోవైపు బీజేపీ అధికారంలో ఉన్న రాష్ట్రాల్లోని 'డబుల్ ఇంజిన్' ప్రభుత్వాలు విఫలమయ్యాయని అరవింద్ కేజ్రీవాల్ విమర్శించారు. 'డబుల్ ఇంజిన్' మోడల్‌ను డబుల్ లూట్, డబుల్ అవినీతి అని ఆరోపించారు. హర్యానా, జమ్మూకశ్మీర్‌లోని బీజేపీ డబుల్ ఇంజన్ ప్రభుత్వాలు త్వరలో కూలిపోతాయని ఎగ్జిట్ పోల్స్ చెబుతున్నాయని అన్నారు.

# కాంగ్రెస్ సర్కారు రైతులను మోసం చేసింది

**తరువాయిభాగం**
కాంగ్రెస్‌కు ఓటు వేయాలని గ్రామాల్లో ప్రచారం చేసిన యువత ఒక్కసారి ఆలోచించాలి. గ్యారెంటీలు అమలు చేయలేకపోగా, మీ ఊళ్లలో అవ్వాతాతలకు పెంచుతామన్న పింఛన్ పెంచలేదు, రుణమాఫీ పూర్తి చేయలేదు, రైతు బంధును నిలిపివేశారు, రైతు భరోసా దిక్కులేకుండా పోయింది, బోనస్‌ను బోగస్ చేశారు. ఏడాదిలో 2 లక్షల ఉద్యోగాలు అన్నరు, పది నెలలు గడిచాయి. అయినా అతీ గతి లేదు. నాలుగు వేల నిరుద్యోగ భృతికి నీళ్లు వదిలారు. ఈ దసరాకు మీ ఊళ్లకు వస్తున్న కుటుంబ సభ్యులు, స్నేహితులతో అలాయ్ బలాయ్ తీసుకుంటూ కాంగ్రెస్ చేసిన మోసాల గురించి చర్చించండి. మీ ప్రాంతాల్లోని కాంగ్రెస్ నాయకులను ఆరు గ్యారెంటీలతో పాటు, రైతు డిక్లరేషన్, యూత్ డిక్లరేషన్, ఎస్సీ, ఎస్టీ డిక్లరేషన్, మైనారిటీ డిక్లరేషన్, బీసీ డిక్లరేషన్‌లపై ఎక్కడిక్కడ నిలదీయాలని పిలుపునిస్తున్నాను.' అని హరీష్ రావు ట్వీట్ చేశారు.





# జానీ మాస్టర్ బెయిల్ క్యాన్సిల్..?

- **నేషనల్ అవార్డు నిలిపివేసిన కేంద్రం**
- **పోక్సో కేసు నేపథ్యంలో తాత్కాలికంగా నిలిపివేత**
- **అవార్డు రద్దవడంతో బెయిల్‌పై సందిగ్ధత**
- **ఇటీవల 6వ తేదీ నుంచి 9వ తేదీ వరకు బెయిల్ ఇచ్చిన కోర్టు**
- **జానీ మాస్టర్‌ను చుట్టుముట్టిన వరుస కష్టాలు**

**వారధి,,స్టేట్ బ్యూరో:**
ప్రముఖ కొరియోగ్రాఫర్ షేక్ జానీ బాషా అలియాస్ జానీమాస్టర్‌కు ప్రకటించిన జాతీయ పురస్కారాన్ని తాత్కాలికంగా నిలిపివేస్తున్నట్లు నేషనల్ ఫిల్మ్ అవార్డు సెల్ శనివారం ఒక ప్రకటనను విడుదల చేసింది. పోక్సో కేసు నమోదైన నేపథ్యంలో అవార్డు నిలిపివేస్తున్నట్లు ఆ సెల్ పేర్కొంది. 2022 సంవత్సరానికి గాను జాతీయ ఉత్తమ నృత్య దర్శకుడిగా జానీ మాస్టర్ ఎంపికయ్యారు. ఈనెల 8న ఢిల్లీలోని విజ్ఞాన్ భవన్‌లో పురస్కారం పొందేందుకు జానీ మాస్టర్‌కు ఆహ్వానం అందింది. అయితే పోక్సో కేసు నేపథ్యంలో అవార్డు తాత్కాలికంగా నిలిపివేస్తున్నట్లు, ఆహ్వానపత్రికను రద్దు చేస్తున్నట్లు ప్రకటనలో నేషనల్ ఫిల్మ్ అవార్డు సెల్ వెల్లడించింది. అయితే తనపై పలుమార్లు అత్యాచారానికి పాల్పడినట్లు ఓ సహాయ కొరియోగ్రాఫర్ జానీ మాస్టర్‌పై ఇటీవల నార్సింగి పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఈ మేరకు పోలీసులు పోక్సో కేసు నమోదు చేయడంతో అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించారు. దీంతో జానీ మాస్టర్‌పై అభియోగాలు ఉన్న నేపథ్యంలో ఆయనకు ప్రకటించిన అవార్డును తాత్కాలికంగా నిలిపివేస్తున్నట్లు, అలాగే ఆహ్వానపత్రికను రద్దు చేస్తున్నట్లు సెల్ పేర్కొంది. కాగా ఢిల్లీలో జరిగే అవార్డు ఫంక్షన్ కోసం జానీ మాస్టర్ మధ్యంతర బెయిల్ పొందారు. ఇందుకు ఆయనకు న్యాయస్థానం ఈనెల 6 నుంచి 9 వరకు మధ్యంతర బెయిల్‌ను ఇచ్చింది. అయితే అవార్డు రద్దైన నేపథ్యంలో జానీ మాస్టర్ మధ్యంతర బెయిల్‌పై సందిగ్ధత నెలకొంది. కోర్టు ఆయన బెయిల్‌ను రద్దు చేసే అవకాశం ఉంది.

# అమెరికా పర్యటనకు మంత్రి జూపల్లి

- **ఐమెక్స్ వాణిజ్య ప్రదర్శలో పాల్గొననున్న మంత్రి**
- **పర్యాటక రంగంలో భారీ పెట్టుబడులే లక్ష్యం**



**వారధి, స్టేట్ బ్యూరో:**
పర్యాటక, సాంస్కృతిక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు ఆదివారం అమెరికాకు బయలుదేరివెళ్లారు. IMEX అమెరికా 2024 పేరిట లాస్ వేగాస్ లో నిర్వహిస్తున్న అతి పెద్ద వాణిజ్య ప్రదర్శనలో మంత్రి జూపల్లి కృష్ణారావు పాల్గొననున్నారు. ఆదివారం దుబాయ్ నుంచి అమెరికా వెళ్లారు. సోమవారం అక్టోబర్ 7న వాషింగ్టన్ డీసీ చేరుకుంటారు. అక్టోబర్ 8న లాస్ ఏంజెల్స్, అక్టోబర్ 9, 10న లాస్ వెగాస్, అక్టోబర్ 11న అట్లాంటాలో నిర్వహించే వివిధ కార్యక్రమాల్లో జూపల్లి పాల్గొననున్నారు. అమెరికా పర్యటన ముగించుకుని అక్టోబర్ 12న ఇండియాకు చేరుకుంటారు. తెలంగాణ పర్యాటక రంగానికి కలిసి వచ్చే అంశాలను సద్వినియోగం చేసుకుంటూ పర్యాటక రంగాన్ని కొత్తపుంతలు తొక్కించడం, ప్రభుత్వ, ప్రైవేట్ భాగస్వామ్యంలో పర్యాటక రంగంలో భారీ పెట్టుబడులే లక్ష్యంగా మంత్రి జూపల్లి కృష్ణారావు అమెరికా పర్యటన కొనసాగనున్నది.



# అమెరికాలోనూ బతుకమ్మ ముద్ర

- **అధికారిక పండుగగా గుర్తింపు**
- **తెలంగాణ హెరిటేజ్ వీక్ పేరిట ప్రకటన**
- **అధికారిక ప్రకటనలిచ్చిన మేయర్లు, గవర్నర్లు**
- **హర్షం వ్యక్తంచేసిన తెలంగాణ ఎన్ఆర్ఐలు**

**వారధి, స్టేట్ బ్యూరో:**
తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు, ఇక్కడి ఆడపడుచుల ఔన్నత్యానికి ప్రతీకగా నిలిచే పండుగ బతుకమ్మ. రంగురంగుల పూలనే దేవతలుగా భావించి పూజించే ఈ పండుగను ఏటా తొమ్మిది రోజుల పాటు సందడిగా నిర్వహించుకోవటం తెలిసిందే. విదేశాల్లో స్థిరపడిన తెలంగాణ వాసులూ గత పదేళ్లుగా ఈ పండుగకు వైభవంగా జరుపుకుంటున్నారు. ముఖ్యంగా అమెరికాలో తెలంగాణ వాసులు అధికంగా నివసించే న్యూయార్క్, న్యూజెర్సీ, టెక్సాస్, చికాగో, నార్త్ కరోలినా, కాలిఫోర్నియా, వర్జీనియా, ఒహాయో, జార్జియా ఫ్లోరిడా, మొదలకు అమెరికా సంయుక్త రాష్ట్రాల్లోనూ ఈ పండుగను ఏటికేడు మరింత సందడిగా జరుపుకుంటున్న సంగతి తెలిసిందే.

**పలు ప్రాంతాల్లో అధికారిక గుర్తింపు**
ఈ క్రమంలోనే తాజాగా అమెరికాలో మన బతుకమ్మ పండుగకు అరుదైన గుర్తింపు లభించింది. అమెరికాలోని కొన్ని రాష్ట్రాలు బతుకమ్మ పండుగను అధికారికంగా గుర్తించి.. వారోత్సవాలను ప్రకటించాయి. దీనిని అధికారికంగా బతుకమ్మ పండగ వారం, తెలంగాణ హెరిటేజ్ వీక్‌గా అమెరికాలోని నార్త్ కరోలినా, జార్జియా, చార్లెట్ నగరం, వర్జీనియా రాష్ట్రాలు తాజాగా ప్రకటించాయి. ఈ మేరకు ఆయా ప్రాంతాల మేయర్, గవర్నర్‌లు అధికార ప్రకటనలు విడుదల చేశారు. కాగా, బతుకమ్మకు గుర్తింపు రావడంపై ఎన్నారైలు సంతోషం వ్యక్తం చేస్తున్నారు.

విశ్వ వారధి
తెలుగు దిన పత్రిక
www.varadhinews.com




# రూ. 17,869.22 కోట్ల రుణమాఫీ చేశాం

- ఒకేసారి ఇలా చేయడం ఇదే మొదటిసారి
- కాంగ్రెస్ ఇచ్చిన హామీలన్నీ బంగారంతో సమానమైనవే
- రైతు రుణమాఫీపై ప్రధాని మోడీకి సీఎం రేవంత్ లేఖ

**వారధి, స్టేట్ బ్యూరో:**
మహారాష్ట్రలో అసెంబ్లీ ఎన్నికల షెడ్యూల్ విడుదల గడువు సమీపిస్తోన్న కొద్దీ.. రాజకీయ వాతావరణం వేడెక్కుతోంది. ప్రస్తుతం అక్కడ అధికారంలో ఉన్న శివసేన (ఏక్‌నాథ్ షిండే వర్గం) బీజేపీ ఎన్సీపీ (అజిత్ పవార్ వర్గం) సంకీర్ణ కూటమి తరపున ప్రధానమంత్రి నరేంద్ర మోడీ ప్రచార కార్యక్రమాలను ముమ్మరం చేశారు. శనివారం నాడు ఆయన పలు బహిరంగ సభల్లో ప్రసంగించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ సారథ్యంలోని మహా వికాస్ అగాఢీ కూటమిపై ఘాటు విమర్శలు చేశారు. ఈ కూటమి అధికారంలోకి రావడానికి ఎన్నో హామీలు ఇస్తుందని, ఆ తరువాత విస్మరిస్తుందనీ ఆరోపించారు. దీనికి ఉదాహరణగా తెలంగాణలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సారథ్యంలోని కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వాన్ని ప్రస్తావించారు. రైతులకు రుణాలను మాఫీ చేస్తామంటూ కాంగ్రెస్ హామీ ఇచ్చిందని, ఏడాది గడుస్తోన్నప్పటికీ ఇప్పటివరకు ఆ హామీ అమలు కాలేదంటూ ప్రధాని మోడీ విమర్శించారు. ప్రధాని మోడీ వ్యాఖ్యలపై సీఎం రేవంత్ రెడ్డి స్పందించారు.

**రుణమాఫీ చేశాం..**
రైతు రుణమాఫీకి సంబంధించి ప్రధాని మోడీకి సీఎం రేవంత్ రెడ్డి లేఖ రాశారు. రుణమాఫీకి సంబంధించిన పూర్తి వివరాలను అందులో పొందుపరిచారు. ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీల మేరకు రుణ మొత్తం రెండు లక్షల రూపాయల్లోపు ఉన్న రైతులందరికీ అధికారంలోకి వచ్చిన తొలి ఏడాదిలోనే మాఫీ చేశామని రేవంత్ స్పష్టం చేశారు. మూడు విడతల్లో 22,22,067 మంది రైతులకు చెందిన 17,869.22 కోట్ల రూపాయల రుణాలను మాఫీ చేసినట్లు వివరించారు. ఈ ఏడాది జులై 18వ తేదీన లక్ష రూపాయల్లోపు రుణాలు ఉన్న 11,34,412 మంది రైతుల అకౌంట్లకు 6,034.97 కోట్లు, అదే నెల 30వ తేదీన లక్షన్నర లోపు రుణాలు ఉన్న 6,40,823 మంది రైతుల అకౌంట్లకు 6,190.01 కోట్లు, ఆగస్టు 15వ తేదీన రెండు లక్షల రూపాయల వరకు రుణాలు ఉన్న 4,46,832 మంది రైతుల అకౌంట్లకు 5,644.24 కోట్లను బదిలీ చేసినట్లు చెప్పారు. తెలంగాణ ఆవిర్భవించిన తరువాత ఒకేసారి ఇన్ని వేల కోట్ల రూపాయల మేర రుణాలను మాఫీ చేయడం ఇదే తొలిసారి అని మోదీకి గుర్తు చేశారు రేవంత్ రెడ్డి. త్వరలోనే ఈ పథకాన్ని రెండు లక్షల రూపాయలకు పైగా రుణాలు ఉన్న రైతులకు కూడా వర్తింపజేస్తామని హామీ ఇచ్చారు. కాంగ్రెస్ ఇచ్చిన హామీలన్నీ కూడా బంగారంతో సమానమైనవిగా రైతులు ప్రశంసిస్తోన్నారని గుర్తు చేశారు.



# దసరాకు కేబినెట్ విస్తరణ..

- ఢిల్లీలో సీఎం రేవంత్ బిజీ బిజీ
- నేడు అధిష్ఠానంతో చర్చలు
- క్యాబినెట్‌లో 6 బెర్తులు ఖాళీ
- డజనుకు పైగా నేతల పోటీ
- ప్రాతినిధ్యం లేని 4 జిల్లాలకు అవకాశం
- మిగిలిన వాటికి సామాజిక సమీకరణాల లెక్క

**వారధి, స్టేట్ బ్యూరో:**
ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఢిల్లీ పర్యటనకు బయలుదేరారు. సోమవారం కేంద్ర మంత్రి అమిత్ షా అధ్యక్షతన మావోయిస్ట్ ప్రభావిత రాష్ట్రాల సీఎంలతో జరిగే సమావేశంలో రేవంత్ రెడ్డి పాల్గొననున్నారు. చత్తీస్‌గఢ్‌లో భారీ ఎన్‌కౌంటర్ జరిగిన నేపథ్యంలో మావోయిస్టు ప్రభావిత ప్రాంతాల సీఎంల సమావేశానికి ప్రాధాన్యత ఏర్పడింది. 2026 నాటికి వామపక్ష తీవ్రవాదం ఆనవాళ్లు ఉండకూడదనే టార్గెట్‌గా కేంద్రం పని చేస్తోంది. డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క కూడా ఈ పర్యటనలో సీఎంతో కలిసి పాల్గొననున్నారు. దేశవ్యాప్తంగా మావోయిస్టుల ఏరివేత, మావోయిస్టుల ప్రభావిత ప్రాంతాల్లో చేపట్టాల్సిన అభివృద్ధి కార్యక్రమాలపై కేంద్రం, పలు రాష్ట్రాల ముఖ్యమంత్రులతో ఈ సమావేశంలో చర్చించనుంది. మావోయిస్ట్ ప్రభావిత ప్రాంతాలకు మరింత మెరుగైన రోడ్ కనెక్టివిటీ, ఫోన్ కనెక్టివిటీ పెంచేలా కేంద్రం చర్యలు తీసుకునే దిశగా అడుగులు వేస్తోంది. తెలంగాణలోని మావోయిస్టుల ప్రభావిత ప్రాంతాల అభివృద్ధి, కావాల్సిన నిధులపై ఈ సమావేశంలో రేవంత్ రెడ్డి కేంద్రానికి నివేదిక ఇచ్చే అవకాశం ఉందని ప్రభుత్వం వర్గాలు తెలిపాయి.

**వరద సాయంపై వినతి..**
ఈ సమావేశం అనంతరం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఇటీవల తెలంగాణను ముంచెత్తిన వరదల తాలూకూ కేంద్రం అందించాల్సిన నష్టపరిహారం గురించి అమిత్ షాకు ప్రత్యేకంగా వినతి పత్రం ఇవ్వనున్నారని తెలుస్తోంది. గత వరదల మూలంగా తెలంగాణకు రూ. 10 వేల కోట్లకు పైగా నష్టం వాటిల్లగా, కేంద్రం తెలంగాణకు ఎన్డీఆర్ఎఫ్ నిధుల కింద కేవలం రూ. 416.80 కోట్లు అందించింది. ఈ విషయాన్ని సమగ్ర నివేదిక రూపంలో మరోసారి గుర్తుచేసి, మరింత సాయం అందించాలని ముఖ్యమంత్రి.. అమిత్ షాను కోరనున్నారు.

**కేబినెట్ విస్తరణపై అధిష్ఠానంతో భేటీ**
ఈ పర్యటనలో భాగంగా సీఎం కాంగ్రెస్ అధిష్ఠానాన్ని కూడా కలిసి పలు కీలక అంశాల మీద చర్చించే అవకాశం ఉంది. ముఖ్యంగా కేబినెట్ విస్తరణ, నామినేటెడ్ పోస్టుల వ్యవహారంపై సీఎం పార్టీ పెద్దలతో మాట్లాడనున్నారని, దసరా కంటే ముందే వీటిని క్లియర్ చేయాలని అటు పార్టీ పెద్దలూ భావిస్తున్నట్లు తెలుస్తోంది. ప్రస్తుతం క్యాబినెట్ లో 6 బెర్తులు ఖాళీగా ఉండగా, డజనుకు పైగా నేతలు పోటీపడుతున్నారు. ఉమ్మడి జిల్లాల వారీగా చూస్తే ఆదిలాబాద్, నిజామాబాద్, రంగారెడ్డి, హైదరాబాద్ జిల్లాలకు కేబినెట్‌లో ప్రాతినిధ్యం లేదు. ఈసారి ఈ అంశంతో బాటు సామాజిక సమీకరణాలను పరిగణనలోకి తీసుకుని మంత్రుల ఎంపిక జరగనుందని గాంధీ భవన్ వర్గాలు తెలిపాయి.

# చెన్నై ఎయిర్ షోలో తొక్కిసలాట

**తరువాయి భాగం**
తిలకించేందుకు ప్రజలు భారీగా తరలి వచ్చారు. లక్షలాదిగా తరలిరావడంతో తొక్కిసలాట జరిగి విషాదం చోటు చేసుకుంది. ఎయిర్ షో ముగిసిన తరువాత ప్రజలు అక్కడి నుంచి తరలివెళ్తున్న క్రమంలో రైల్వే స్టేషన్ లో తొక్కిసలాట జరిగి నలుగురు అక్కడికక్కడే మృతిచెందారు. వందలాదిమందికి గాయాలైనట్లు సమాచారం. సంబంధిత అధికారులు వెంటనే స్పందించి సహాయక చర్యలు చేపట్టారు. బాధితులను ఆసుపత్రులకు తరలించి చికిత్స అందిస్తున్నారు. అయితే, ఊహించినదాని కంటే అధికంగా ప్రజలు ఎయిర్ షోకు తరలి రావడంతో ఈ విషాదం చోటు చేసుకున్నదని



చెబుతున్నారు. భారీగా జనం తరలిరావడంతో పోలీసులు కూడా చేతులెత్తేశారని అంటున్నారు. మృతుల సంఖ్య మరింతగా పెరిగే అవకాశముందని పేర్కొంటున్నారు.

# మెట్రో విస్తరణకు నిరసన

- ఎమ్మెల్యే కెపి. వివేకానంద్ సమీక్ష

**వారధి న్యూస్, కుత్బుల్లాపూర్:**మెట్రో సాధన సమితి ఆధ్వర్యంలో జీడిమెట్ల గ్రామంలోని గాంధీ విగ్రహం వద్ద నిర్వహించిన మహా ధర్నా కార్యక్రమానికి ఎమ్మెల్యే కెపి. వివేకానంద్ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు.
ఈ సందర్భంగా, "బిఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో మహానగరాభివృద్ధికి కేసీఆర్ గారు అనేక అభివృద్ధి పనులను చేపట్టారు. అయితే, ఇటీవల కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత, ఫోర్త్ సిటీ పేరుతో ఊహల నగరానికి మెట్రో విస్తరణను చేపట్టాలని అనుకోవడం కుత్బుల్లాపూర్ ప్రజలను అవమానించడం" అని ఆయన ఆరోపించారు.ముఖ్యమంత్రి ఇన్ సైడ్ ట్రేడింగ్‌కు పాల్పడుతున్నారు
"ఫోర్త్ సిటీ పేరుతో రియల్ ఎస్టేట్ వ్యాపారానికి తెరలేపి ముఖ్యమంత్రి ఇన్ సైడ్ ట్రేడింగ్‌కు పాల్పడుతున్నారు.




8 వేల కోట్ల రూపాయలు ప్రతిపాదించడం వెనుక ఉన్న ఆలోచన ప్రజలకు ఎటువంటి మేలు జరగదు" అని వివేకానంద్ తెలిపారు."ప్రభుత్వ నిర్ణయాలు ప్రజా సంక్షేమం కోసం ఉండాలి, స్వార్థ రాజకీయాల కోసం కాదు. ముఖ్యమంత్రి అనుభవ రాహిత్యం, అసంబంధ నిర్ణయాలతో కోర్టులకు తరచుగా వెళ్ళాల్సి వస్తుంది. మేడ్చల్ మెట్రోను విస్తరించకపోతే, పెద్ద ఎత్తున ఉద్యమిస్తాం" అని ఆయన స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో మేడ్చల్ మెట్రో సాధన సమితి కార్యవర్గ సభ్యులు, కార్పొరేటర్లు, మంత్రి సత్యనారాయణ, కొంపల్లి మునిసిపల్ చైర్మన్ సన్న శ్రీశైలం యాదవ్, మరియు ఇతర ముఖ్య నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

**మద్దతుగా మల్కాజ్గిరి పార్లమెంట్ సభ్యులు ఈటెల రాజేందర్**
కుత్బుల్లాపూర్ నియోజకవర్గం 132 జీడిమెట్ల డివిజన్ పరిధిలో జరిగిన ఈ కార్యక్రమంలో బీజేపీ మల్కాజ్గిరి పార్లమెంట్ సభ్యులు ఈటెల రాజేందర్ మాట్లాడుతూ, "మెట్రో సాధనలో వారికి పూర్తి మద్దతు ఉంటుందని" తెలిపారు.ఈ కార్యక్రమంలో డా.ఎస్ మల్లారెడ్డి, మేడ్చల్ మెట్రో సాధన సమితి సభ్యులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



## మునుగోడును మునిసిపాలిటీగా చేర్చేందుకు కృషి

- మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి

**వారధి న్యూస్, మునుగోడు:**మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి, మునుగోడు నియోజకవర్గ కేంద్రంలో భారీ మార్పులకు శ్రీకారం చుట్టేందుకు సిద్ధమవుతున్నారు. ఆదివారం, మండల కేంద్రంలో పలు ప్రదేశాలను ఆయన పరిశీలించారు, ఇందులో ఆర్టీసీ బస్టాండ్, అంగడి ప్రదేశం, పోలీస్ స్టేషన్ భవనం, మరియు మునుగోడు ఎస్సీ బాలుర వసతి గృహ భవనం ఉన్నవి.

**అభివృద్ధి కోసం ప్రణాళికలు**
సంఘటనలో, అన్ని ప్రభుత్వ కార్యాలయాలు ఒకే ప్రాంగణంలో ఉండాలని, వెజ్ మరియు నాన్ వెజ్ ఇంటిగ్రేటెడ్ మార్కెట్ కూడా ఒకే ప్రదేశంలో ఉండాలని ఆయన సూచించారు. భవిష్యత్తు అవసరాలను దృష్టిలో పెట్టుకొని ప్రభుత్వ కార్యాలయాల భవన నిర్మాణాలు జరగాలని కోరారు.

**నియోజకవర్గ కేంద్రానికి మున్సిపాలిటీ గుర్తింపు..**
మునుగోడు పట్టణాన్ని మున్సిపాలిటీగా మార్చడానికి అవసరమైన ప్రపోజల్స్‌ను త్వరలో సమర్పించాలని ఆయన తెలిపారు. మునుగోడు నియోజకవర్గాన్ని భవిష్యత్తు తరాలకు ఉపయోగపడే విధంగా అభివృద్ధి చేయాలని తన విజన్‌ను మండల ముఖ్య నాయకులకు వివరించారు.ఈ కార్యక్రమంలో పాల్గొన్న గౌరవ శాసనసభ్యుల చిత్తశుద్ధికి మునుగోడు మండల నాయకులు హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో బిమనపల్లి సైదులు, కర్నాటి స్వామి యాదవ్, నారబోయిన రవి ముదిరాజ్, మరియు ఇతర ప్రముఖ నాయకులు పాల్గొన్నారు.




## టైక్వాండో స్టేట్ లెవల్ ఛాంపియన్షిప్ లో మెడల్స్ సాధించిన జనగామ స్టూడెంట్స్

**వారధి న్యూస్, జనగామ:**హైదరాబాద్ లో నిర్వహించిన టైక్వాండో స్టేట్ లెవల్ కామిటిషన్ లో జనగామకు చెందిన విద్యార్థులు మెడల్స్ సాధించారు. క్యోరిగి అండర్ 49 కేటగిరీలో గోల్డ్ మెడల్ పొందిన Ch. అనూష మరియు అండర్ 46 కేటగిరీలో బ్రాంచ్ మెడల్ సాధించిన Ch. అఖిల తో పాటు, అండర్ 40 కేటగిరీలో బ్రాంచ్ మెడల్ పొందిన ఎండీ అబ్బాస్ వారికి అభినందనలు తెలియజేయాలి.ఈ నెల 16, 17, 18 తేదీలలో పండిచేరిలో జరగనున్న నేషనల్ లెవల్ టైక్వాండో చాంపియన్‌షిప్‌లో పాల్గొనేందుకు వారు సిద్ధమయ్యారు. తెలంగాణ టైక్వాండో సెక్రటరీ ప్రవీణ్ కుమార్ ఈ విషయాన్ని వెల్లడించారు.




## అమెరికాలో మంత్రి జూపల్లికి ఘన స్వాగతం

**వారధి న్యూస్,కొల్లాపూర్ :**తెలంగాణ పర్యాటక ప్రమోషన్, అభివృద్ధి, పెట్టుబడుల కోసం అమెరికాలో అడుగుపెట్టిన పర్యాటక, సాంస్కృతిక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు కి అక్కడ ఘన స్వాగతం లభించింది. దుబాయ్ నుంచి అమెరికాలోని వాషింగ్టన్ డీసీ నగరానికి చేరుకున్న మంత్రి జూపల్లి కృష్ణారావుకు పలువురు ఎన్ఆర్ఐలు పుష్ప గుచ్ఛాలు అందించి ఆయనకు ఆత్మీయ స్వాగతం పలికారు.ఈ సందర్భంగా, మంత్రి జూపల్లి కృష్ణారావు తెలంగాణ రాష్ట్రానికి ఆర్థికంగా, పర్యాటకంగా మరింత ప్రగతిని తీసుకురావడానికి అనేక అవకాశాలను అన్వేషించడం మరియు నూతన పెట్టుబడులను ఆకర్షించడం కోసం చర్చలు జరపనున్నారు.



# త్వరలో కొత్త రెవెన్యూ చట్టం

- పదేళ్ల ప్రజల బాధలకు ముగింపు
- తహశీల్దార్‌ల బదిలీలు అప్పుడే
- మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి

**వారధి, స్టేట్ బ్యూరో:**
రాష్ట్రంలో గత పది సంవత్సరాల నుంచి ముఖ్యంగా ధరణి పోర్టల్, ఆర్వోఆర్ చట్టం 2020ద్వారా ప్రజలు పడుతున్న కష్టాలు, బాధల నుంచి విముక్తి కల్పించేలా దేశానికి రోల్ మోడల్ గా ఉండేలా త్వరలో కొత్త రెవెన్యూ చట్టం2024ను తీసుకురాబోతున్నామని రాష్ట్ర రెవెన్యూ, సమాచార పౌరసంబంధాలు, గృహ నిర్మాణ శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి ప్రకటించారు. గత ప్రభుత్వం అమలు చేసిన ధరణితో సామాన్య ప్రజలు, రైతులు ఇబ్బందులు అభద్రతాభావానికి గురయ్యారని, వారు ఎదుర్కొన్న రెవెన్యూ సమస్యలనుంచి విముక్తి కల్పిస్తామని ఇందుకోసం తమ ప్రభుత్వం చిత్తశుద్ధితో కృషి చేస్తుందని అన్నారు. రాష్ట్రంలోని 272 మంది స్పెషల్ గ్రేడ్ డిప్యూటీ కలెక్టర్లు, డిప్యూటీ కలెక్టర్లతో మంత్రి ఆదివారం నాడు ఎంసిఆర్ హెచ్ఆర్డిలో ముఖాముఖి సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి మాట్లాడారు.'ఏ ప్రజలైతే కాంగ్రెస్ పార్టీ విధానాలను విశ్వసించి అధికారం అప్పగించారో ఆ ప్రజల విశ్వాసాన్ని నిలబెట్టుకోనేవిధంగా రెవెన్యూ వ్యవస్థను పూర్తిగా ప్రక్షాళన చేసి సామాన్యునికి అందుబాటులో ఉండేలా రెవెన్యూ సేవలను తీసుకురాబోతున్నాం'అని మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి హామీ ఇచ్చారు.

**తుది దశకు కొత్త రెవెన్యూ చట్టం**
'కొత్త రెవెన్యూ చట్టం2024 ప్రకారం ప్రతి రెవెన్యూ గ్రామానికి ఒక రెవెన్యూ అధికారిని నియమిస్తాం. కొత్త రెవెన్యూ చట్టం రాకముందే దీనిపై తుది నిర్ణయం తీసుకుంటాం. గత ప్రభుత్వం తొందరపాటు నిర్ణయాలతో రెవెన్యూ వ్యవస్థను భ్రష్టు పట్టించింది. సామాన్యులకు రెవెన్యూ సేవలను దూరం చేసింది'అని మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి ఆరోపించారు. 'ఇటువంటి పరిస్థితి పునరావృతం కాకుండా మా ప్రభుత్వం ఉద్యోగులను, మేధావులను, ఇలా అందరినీ సంప్రదించి వారి సూచనలను, సలహాలను స్వీకరించింది. నల్గొండ జిల్లా తిరుమలగిరి, రంగారెడ్డి జిల్లా యాచారం మండలాలలో పైలట్ ప్రాజెక్ట్ ను నిర్వహిస్తున్నాం. అక్కడ ఎదురయ్యే సమస్యలు మంచి చెడులను పరిగణనలోకి తీసుకుని చట్టాన్ని రూపొందిస్తున్నాం. ఈ చట్టం కూడా తుది దశకు చేరుకుంది. 2020 రెవెన్యూ చట్టంలో ప్రజలకు మేలు చేసే ఏమైనా మంచి అంశాలు ఉంటే, ఎలాంటి భేషజాలకు పోకుండా కొత్త చట్టంలో పొందుపరుస్తాం'అని మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి వెల్లడించారు.

**ప్రభుత్వ భూముల పరిరక్షణలో ఏమాత్రం రాజీపడొద్దు**
'ప్రభుత్వ భూముల పరిరక్షణలో ఏ మాత్రం రాజీ పడొద్దని ఈ భూముల పరిరక్షణ కోసం ఇక్కడికి వచ్చిన అధికారుల సూచన మేరకు ప్రతి మూడు నెలలకోసారి రాష్ట్ర స్థాయిలో, జిల్లా స్థాయిలో కోర్టుకు సంబంధించిన భూముల విషయంలో లీగల్ టీమ్ తో సమావేశం నిర్వహిస్తాం'అని మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి తెలిపారు. 'రాష్ట్ర స్థాయిలో జరిగే సమావేశంలో స్వయంగా నేను కూడా పాల్గొంటాను. ఏ ప్రభుత్వం అధికారంలో ఉన్నా, ఎవరూ రెవెన్యూ శాఖ మంత్రిగా ఉన్నా, ఎవరూ కూడా ప్రభుత్వ భూముల రికార్డులను టాంపరింగ్ చేయకుండా ఉండేలా యుద్ధ ప్రతిపాదికన రెవెన్యూ రికార్డులను డిజిటలైజేషన్ చేపడుతాం. కొత్తగా ఉద్యోగంలో చేరిన వారితో పాటు, సర్వీస్ లో ఉన్న ప్రతి ఒక్కరికీ శిక్షణ తప్పనిసరిగా చేస్తాం. రెవెన్యూ విభాగం ఉద్యోగులకు సంబంధించి జాబ్ చార్ట్ రూపొందించాలని, ఇందుకోసం ఒక కమిటీని ఏర్పాటు చేసి ఇతర రాష్ట్రాలలో అధ్యయనం చేయాలి. ఈ ప్రభుత్వానికి కండ్లు, చెవులు మీరే. మీరు బాగా పనిచేస్తేనే ప్రజలకు మేలు కలగడంతో పాటు ప్రభుత్వానికి మంచి పేరు వస్తుంది'రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి ఆశాభావం వ్యక్తం చేశారు. ఉద్యోగుల సమస్యలకు సంబంధించి ఆర్థికేతర అంశాలను తక్షణమే పరిష్కరిస్తామని హామీ ఇస్తున్నాను. ఆర్థిక పరమైన అంశాలలో కొంత ఆలోచన చేస్తాం కానీ ఉద్యోగుల పదోన్నతులు వంటి అంశాలను తక్షణమే పరిష్కరిస్తాం. 33 జిల్లాలలో సెలక్షన్ గ్రేడ్ డిప్యూటీ కలెక్టర్ పోస్టులను క్రియేట్ చేస్తాం. అలాగే 17 మంది రెవెన్యూ అధికారులకు ఐఏఎస్ హోదా కల్పించడానికి చర్యలు తీసుకుంటాం'అని మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి వెల్లడించారు. 'ఎన్నికల సమయంలో బదిలీ అయిన తహసిల్దార్లను పూర్వ స్థానాలకు బదిలీ చేయడానికి దసరాలోపే నిర్ణయం తీసుకుంటాం. ఉద్యోగులు చెప్పినట్టుగా యునిఫార్మ్ గా అందరికీ ఒకే రకమైన వాహనాలు ఉండాలన్న ఆలోచన చాలా మంచిదే, కానీ రాష్ట్ర ఆర్థిక పరిస్థితిని అర్థం చేసుకోండి. సరైన సమయంలో దీనిపై నిర్ణయం ఖచ్చితంగా తీసుకుంటామని తెలిపారు.



# బీరుట్‌పై బాంబుల వర్షం

- విరుచుకుపడుతున్న ఇజ్రాయెల్
- భీకర దాడుల్లో 25మంది మృతి
- 127 మందికి పైగా తీవ్ర గాయాలు
- గ్రామాలు ఖాళీ చేయాలని ప్రజలకు హెచ్చరికలు
- హెజ్‌బొల్లా అంతమే లక్ష్యంగా దాడులు

**వారధి న్యూస్, న్యూఢిల్లీ:**
హెజ్‌బొల్లా అంతమే లక్ష్యంగా లెబనాన్‌పై ఇజ్రాయెల్ విరుచుకుపడుతోంది. హెజ్‌బొల్లాకు కంచుకోటగా భావించే రాజధాని బీరుట్ శివారు ప్రాంతాల్లో వైమానిక దాడులను తీవ్రతరం చేసింది. ఇప్పటికే నస్రల్లా సహా కీలక హెజ్‌బొల్లా నేతలను హతమార్చిన ఇజ్రాయెల్ మరింత మందిని మట్టుబెట్టినట్టు తెలిపింది. శనివారం రాత్రంతా ఇజ్రాయెల్ జరిపిన దాడుల్లో 25 మంది ప్రాణాలు కోల్పోయారని లెబనాన్ ఆరోగ్యశాఖ తెలిపింది. 127 మంది గాయపడినట్టు పేర్కొంది.
ఒకవైపు భీకర దాడులు చేస్తూనే డ్రోన్లతో ఇజ్రాయెల్ సేనలు ఎప్పటికప్పుడు హెజ్‌బొల్లా లక్ష్యాలపై నిఘా పెట్టినట్టు తెలుస్తోంది. బీరుట్ శివారు ప్రాంతాలపై ఇప్పటి వరకు ఇజ్రాయెల్ జరిపిన దాడుల్లో గత రాత్రి జరిపినవే అత్యంత దారుణమైనవని లెబనాన్‌లో విధులు నిర్వహిస్తున్న పలువురు పాత్రికేయులు పేర్కొన్నారు. బాణసంచాలా మొదలైన దాడులు అంతకంతకూ పెరుగుతూ ఉదయం వరకూ భీకరంగా సాగాయని చెప్పారు.

**గ్రామాలు ఖాళీ చేయాలని హెచ్చరికలు**
దక్షిణ లెబనాన్‌లోని 25 గ్రామాల ప్రజలు తమ ఇళ్లను ఖాళీ చేయాలని ఇజ్రాయెల్ డిఫెన్స్ ఫోర్సెస్ హెచ్చరికలు జారీ చేసిన కొన్ని గంటల్లోనే భీకర దాడులు జరిగినట్టు తెలుస్తోంది. హెజ్‌బొల్లా స్థావరాలకు సమీపంలో ఉన్నవారు తమను తాము ప్రాణాపాయంలోకి పడేసుకున్నట్టేనని ఇజ్రాయెల్ పేర్కొంది. ప్రజలు తిరిగి ఎప్పుడు తమ తమ ఇళ్లకు రావొచ్చనేది చెబుతామని తెలిపింది. ఐడీఎఫ్ హెచ్చరికలతో ప్రజలు సురక్షిత ప్రాంతాలకు పరుగులు తీశారు. గత రెండు వారాల్లో జరిగిన దాడులతో చాలా చోట్ల శిథిలాలు ఉండటం వల్ల తీవ్ర ఇబ్బందులు పడుతూ సేఫ్ జోన్‌లకు వెళ్లారు.

విశ్వ వారధి
తెలుగు దిన పత్రిక
www.varadhinews.com



## గుండె పోటుతో MRPS నాయకుడు మృతి



**వారధి న్యూస్, కొడకండ్ల :** జనగామ జిల్లా, కొడకండ్ల మండలం, మండ్రాయి గ్రామ వాసి దౌపాటి. కొమురమల్లు కు గుండెపోటు రావడం తో కుటుంబ సభ్యులు అంబులెన్సు లో జనగామ ఏరియా హాస్పిటల్ కి తరలించారు. జనగామ ఏరియ హాస్పత్రి వైద్య సిబ్బంది ప్రయత్నం చేసిన ప్పటికి ఫలితం లేకుండా పోయింది. మృతుడిని కుటుంబ సభ్యులు సొంత గ్రామ మైన మండ్రాయి తీసుకెళ్లి అంత క్రియలు చేశారు. MRPS మండల నాయకులు అంతక్రియల్లో పాల్గొన్నారు. మృతుడు MRPS గ్రామ శాఖ అధ్యక్షులు గా పని చేశారు మృతునికి భార్య, యకమ్మ. కుమారుడు చందు. కూతుళ్లు ఉన్నారు.

## రాష్ట్ర వడ్డెర సంఘం నాయకులు పీట్ల కతాల్ పై దాడి చేసిన వారిని కఠినంగా శిక్షించాలి

- వడ్డెర సంఘం నాయకులు రమేష్



**వారధి న్యూస్, పెబ్బేరు:** వడ్డెర సంఘం రాష్ట్ర నాయకులు పిట్ల కతాలు పై దాడి పాల్పడిన వారిపై కేసు నమోదు చేసి కఠినంగా శిక్షించాల ని వనపర్తి వడ్డెర సంఘం జిల్లా అధ్యక్షుడు వడ్డే రమేష్ ఓ ప్రకటనలో డిమాండ్ చేశారు. వ్యాపార నిమిత్తం కడ్తాల్ వెళ్లి వస్తున్న వడ్డెర సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు పీట్ల కతాలు ను సంజీవ్ యాదవ్ తన అనుచరులతో కలిసి దాడికి దిగడం అనేది సిగ్గు చేటనీ అన్నారు. ప్రాణాపాయ స్థితిలో హా స్పిటల్ లో కొట్టుమిట్టాడుతున్న పరిస్థితిని చూసి కూడా రక్షణ కల్పించాల్సిన పోలీస్ లే దాడికి పాల్పడిన సంజీవ్ యాదవ్ అనే వ్యక్తి యధేచ్చాగ బైట తిరగుతున్న ఇంత వరకు అరెస్ట్ చేయకపోవ డం దారుణం అన్నారు. దాడిచేసిన వారిపై 24 గంటల్లో చట్టపరమైన చర్యలు తీసుకోవాలని వన పర్తి జిల్లా వడ్డెరసంఘం నుంచి డిమాండ్ చేయడ మైనది.నిందుతులను ఉపేక్షిస్తే ఎట్టి పరిస్థల్లోనూ సహించేది లేదని దాడికి పాల్గొన్న వారిని వెంటనే అరెస్ట్ చేసి రిమాండ్ కి పంపాలని వారుడిమాండ్ చేశారు. సంజీవ్ యాదవ్ పై పోలీసులు సరైన చర్యలు తీసుకోకపోతే వడ్డెర సంఘం తరపున ఆందోళనకు దిగి నిందితులకు సరైన బుద్ధి చెప్పా ల్సి వస్తుందని హెచ్చరించారు.



## మద్యం విక్రయాలపై నిఘా యంత్రాంగం

- మెజారిటీ గ్రామ ప్రజల నిర్ణయానికి, యువజన సంఘాల నిర్ణయం మేరకు మద్యం విక్రయం పై ఒక టైమింగ్
- సాయంత్రం 06:00 గంటల నుండి రాత్రి 10:00 గంటల వరకు
- ఉదయం పూట మందు విక్రయిస్తే కఠిన చర్యలు తప్పవు
- మద్యం విక్రయించే నిర్వాహకులపై ఉక్కు పాదం.

**వారధి న్యూస్, షాద్ నగర్:** ఫరక్ నగర్ మండలం వెలి జర్ల గ్రామంలో మద్యం విక్రయాలను నివా రించేందుకు గ్రామంలో మెజార్టీ యువజన సంఘాలు, యూత్ సభ్యులు ఇక నిర్ణయం తీసు కోవడం జరిగిందని దీనిలో భాగంగానే మద్యం విక్రయాలపై నిఘా యంత్రాంగం చర్యలు చేపడుతుందని ఈ సందర్భంగా పేర్కొన్నారు. గ్రామ పాలకవర్గ సభ్యులు ఇప్పటికే గ్రామంలో ఉన్న మద్యం విక్రయించే నిర్వాహకులకు సమ యపాలన పాటించకుండా విక్రయిస్తున్నారని పలువురికి హెచ్చరికలు జారీ చేశారు .ఉదయం 4 గంటల నుండి మద్యం అమ్మకాలు కొనసాగిం చిన వారిపై చట్టపరంగా చర్యలు తీసుకుంటా మని సంబంధిత శాఖలు చట్ట పరంగా చర్యలు చేపడుతామని పేర్కొన్నారు. అదే విధంగా మైనార్లకు మద్యం మత్తు పదార్థాలు విక్రయిస్తే వారిని గుర్తించి చర్యలు ఉంటాయని తెలిపారు. ఈ విషయంలో గ్రామ సెక్రెటరీ మరియు స్పెషల్ ఆఫీసర్ గారికి తీసుకెళ్లిన తర్వాత గ్రామంలో మద్యం విక్రయంపై ఒక టైమింగ్ పెట్టాలని గ్రా మానికి సంబంధించిన సెక్రెటరీ మరియు గ్రామ సీనియర్ నాయకుల సూచన మేరకు గ్రామంలో ఉన్న వివిధ సంఘాలు అంటే డా అంబేద్కర్ యువజన సంఘం, చత్రపతి శివాజీ యువజన సంఘం, స్వామి వివేకానంద యువజన సంఘం, భగత్ సింగ్ యువజన సంఘం, చం ద్రశేఖర్ ఆజాద్ యువజన సంఘం, తీరంగా యువజన సంఘం, యువతరం యువజన సంఘం అన్ని సంఘాలు అన్నీ కలిసి మరియు యువకులు ఈ నిర్ణయానికి కట్టుబడి ఉన్నట్టు తెలిపారు.



## నాగర్ కర్నూలు జిల్లా లో రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి పర్యటన

- జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్

**వారధి న్యూస్,నాగర్ కర్నూలు బ్యూరో:** రాష్ట్ర రెవెన్యూ, సమాచార పౌరసంబంధాలు, గృహ నిర్మాణ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి సోమవారం నాగర్ కర్నూల్ జిల్లా కల్వకుర్తి నియో జకవర్గానికి రానున్నట్లు జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. మంత్రి సోమవారం మధ్యాహ్నం 2 గంటలకు హైదరాబాద్ లో బయలుదేరి 3 గంటలకు రంగా రెడ్డి జిల్లా కల్వకుర్తి నియోజకవర్గంలోని కడ్తాల్ మండల కేంద్రానికి చేరుకుంటారని, అక్కడి నుండి 3:30 గంటలకు నాగర్ కర్నూల్ జిల్లా వెల్దండ మండల కేంద్రంలో సాంఘిక సంక్షేమ శాఖ గురుకుల పాఠశాల అదనపు తరగతి గదుల శంకుస్థాపన పనులను ప్రారంభించి, సాయంత్రం 4 గంటల నుంచి 5:30 గంటల వరకు కల్వకుర్తి పట్టణంలో ఓ ప్రైవేటు ఫంక్షన్ హాల్ లో కళ్యాణ లక్ష్మి చెక్కుల పంపిణీతో పాటు కల్వకుర్తి పట్టణంలోని సిసి రోడ్లు, మున్సిపల్ అభి వృద్ధి పనులు, జూనియర్ కళాశాల, కేజీబీవీ ని ఇంటర్ స్థాయికి పెంపు, అదనపు తరగతి గదుల శంకుస్థాపన పనుల్లో స్థానిక ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి తో కలిసి పాల్గొంటారని ఆయన తెలిపారు. అనంతరం అక్కడి నుండి బయలుదేరి సాయంత్రం 5:45 గంటలకు కల్వకుర్తి మండలం లోని గుండూర్ చేరుకొని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను సందర్శించి, అమ్మ ఆదర్శ పాఠశాల పనులను ప్రారంభించి, అనంతరం సాయంత్రం 6 గంటలకు తిరిగి హైదరాబాద్ వెళ్తారని జిల్లా కలెక్టర్ తెలిపారు.





## అన్నపూర్ణాదేవి అలంకరణలో వాసవి మాత దర్శనం

- నిత్య పూజలతో సుఖ సంతోషాలు
- అలరించిన నృత్య నాటక ప్రదర్శన. వెల్ బేబీ షో
- విశేష పూజలలో న్యాయమూర్తి దంపతులు

**వారధి న్యూస్, నాగర్ కర్నూల్ బ్యూరో:** జిల్లా కేంద్రంలోని వాసవి కన్యకా పరమేశ్వరి ఆలయ ప్రాం గణంలో అంగరంగ వైభవంగా నిర్వహిస్తున్న దేవి 54వ శరన్నవరాత్రి ఉత్సవాలలో భాగంగా ఆదివారం వాసవి కన్యకా పరమేశ్వరి మాత అన్నపూర్ణాదేవి అలంకరణలో భక్తులకు దర్శనం ఇచ్చారు. విశేష పూజా కార్యక్రమంలో సీనియర్ సివిల్ న్యాయమూర్తి మోటమర్రి సబితా మహిధర్ ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ న్యాయమూర్తి మౌనిక శ్రీ విక్రమ్ తో పాటు ఆకుతోట రాణి మధుమోహన్ మరియు మాదంశెట్టి సునీత బాలేశ్వర్ దంపతులు పాల్గొన్నారు. ఈ సంద ర్భంగా ఆలయ ఉత్సవ కమిటీ అధ్యక్షులు బిల్లా కంటి హరిబాబు దంపతులతో పాటు ఉత్సవ కమిటీ ఆలయ ప్రధాన అర్చకులు జోషి పాండురంగయ్య శర్మ లు పూ ర్ణకుంభంతో వారికి స్వాగతం పలికారు అనంతరం సన్మాన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ నిత్య పూజలతో ఈ ప్రాంతం సుఖసంతోషాలతో వర్ధిల్లుతుందని అభిప్రాయం వ్యక్తం చేశారు. అనంతరం నిర్వహించిన సామూహిక పూజా కార్యక్రమానికి అనేక మంది జంటలు పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం అన్నదాన కార్యక్ర మం చేపట్టారు. అదేవిధంగా ఆలయ ఆవరణలో విశేష బిల్వదల తులసి అర్చన పంచ హారతులు దోలోత్సవం పల్లకి సేవ అనంతరం లక్ష పుష్పార్చన నిర్వహించా రు. అనంతరం డాక్టర్ హరిప్రియ రోహిత్ కుమార్ ఆధ్వర్యంలో వెల్ బేబీ షో కార్యక్రమాన్ని నిర్వహించి విజేతలకు బహుమతులను అందజేశారు. పాటలు మరియు నృత్య పోటీలు నిర్వహించారు అనంతరం డైనమిక్ మహిళా సిండికేట్ ఆధ్వర్యంలో నిర్వహించిన నృత్య నాటక ప్రదర్శన భక్తులను అలరించింది ఈ కా ర్యక్రమంలో ఉత్సవ కమిటీ సభ్యులు ఆకుతోట మధు మోహన్ సూరంపల్లి రాధాకృష్ణ కొట్ర బలరాముడు డి వి నారాయణ శరత్ బాబు మిడిదొడ్డి నీలకంఠం బిల్లా కంటి నందు సోమిశెట్టి చంద్రశేఖర్ బాదం నరేందర్ కొండూరు కిరణ్ సంబు పాండు రామ్మోహన్ ప్రమోద్ హకీమ్ కిషోర్ గంధం ప్రసాద్ బాదం పరమేశ్వర్ మలి పెద్ది చంద్రశేఖర్ రాఘవేందర్ సాయి శంకర్ ఆకారపు రామ్మోహన్ లతోపాటు పలువురు పాల్గొన్నారు.



## జన్మదిన సందర్భంగా అమ్మవారిని దర్శించుకున్న మాజీ మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్

**వారధి న్యూస్, హైదరాబాద్ :** దేవీ శరన్నవరాత్రి ఉత్సవాలు, తన పుట్టినరోజు సందర్భంగా మాజీమం త్రి, సనత్ నగర్ ఏమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్ ఆదివారం వెస్ట్ మారేడ్ పల్లి లోని శ్రీ సుబ్రహ్మణ్యేశ్వర స్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించా రు. అదేవిధంగా దేవీ శరన్నవరాత్రి ఉత్సవాలలో భాగంగా లలితాదేవి అలంకారంలో ఉన్న అమ్మవా రిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. పూజల అనంతరం ఆలయ పండితులు తీర్ధ ప్రసా దాలను అందజేసి వేద మంత్రాలతో ఆశీర్వచనం చేశారు. ఏమ్మెల్యే వెంట బి ఆర్ ఎస్ పార్టీ మోండా డివిజన్ అధ్యక్షుడు ఆకుల హరికృష్ణ, నాయకులు నాగులు, దీపక్ గుప్తా, హన్మంతరావు తదితరులు ఉన్నారు.



## అభివృద్ధితో ఇందిరమ్మ రాజ్యం తీసుకువస్తా

- ఎమ్మెల్యే డాక్టర్ రాజేష్ రెడ్డి.

**వారధి న్యూస్, నాగర్ కర్నూల్ బ్యూరో:** నాగర్ కర్నూలు నియోజకవర్గంలో ఎన్నికల మేనిఫెస్టో ను అమలు చేయడంతో పాటు మహిళలు ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించి అభివృ ద్ధితో నియోజకవర్గంలో ఇందిరమ్మ రాజ్యాన్ని తీసు కువస్తానని ఎమ్మెల్యే డాక్టర్ రాజేష్ రెడ్డి అన్నారు. ఆదివారం మునిసిపాలిటీ పరిధిలోని 12వ వార్డులో ఐమాక్స్ లైట్స్ లను ప్రారంభించారు అనంతరం పలు అభివృద్ధి కార్యక్రమాలను ప్రారంభించిన అనంతరం మహిళలు ఎదుర్కొంటున్న సమస్యల ను అడిగి తెలుసుకున్నారు అనంతరం కౌన్సిలర్ మోతీ కుమార్ అధ్యక్షతన ఏర్పాటు చేసిన సమావే శంలో ఆయన మాట్లాడుతూ మునిసిపాలిటీలోని ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరిం చేందుకు చిత్తశుద్ధితో ప్రణాళిక బద్ధంగా ముందుకు సాగుతున్నట్లు వివరించారు. పలువురు మహిళలు మంచినీటి సమస్య ఇంటి సమస్యలను తన దృష్టికి తీసుకురావడం జరిగిందని వారి నుండి వినతు లను స్వీకరించి ముఖ్య మంత్రి మరియుమంత్రి అధికారుల సహకారంతో సమస్యలు పరిష్కరి స్తానని హామీ ఇచ్చారు



## తలసాని జన్మదిన సందర్భంగా బతుకమ్మ చీరాల పంపిణీ చేసిన శ్రీ మహాశక్తి యూత్ ఫ్రెండ్స్ అసోసియేషన్

**వారధి న్యూస్, హైదరాబాద్:** సనత్ నగర్ నియోజ కవర్గం బన్సీలాల్ పేట్ డివిజన్ లో మాజీ మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్ జన్మదిన సందర్భంగా తెలంగాణ మహిళలకు బతుకమ్మ చీరల పంపిణీ కా ర్యక్రము నిర్వహించారు . తెలంగాణ రాష్ట్ర మాజీ సీఎం కె.సిఆ.ర్ తెలంగాణ రాష్ట్రలో దసరా పండుగ సందర్భంగా పేదింటి మహిళలకు ప్రతి ఏడాది క్రమం తప్పకుండా చీరాల పంపిణీ కార్యక్రమం నిర్వహించేవారు. కాని ఈ సంవత్సరం కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన తర్వాత బక్కమ్మ చీర పంపిణీ చే యకపోవడంతో తెలంగాణ ఆడబిడ్డలకు నిరాశగా మిగిలింది అని వెంకటరాజన్ అన్నారు. పేదింటి కుటుంబం ఆనందంగా చిరునవ్వుతూ ఉండాలని శ్రీ మహా శక్తి ఫ్రెండ్స్ యూత్ అసోసియేషన్ ఆధ్వ ర్యంలో బతుకమ్మ చీరల పంపిణీ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో డివిజన్ అధ్య క్షుడు ఎల్. వెంకటేశం రాజు. ఎ.స్సీ. సెల్. అధ్యక్షు డు గజ్జల శీను. పార్టీ సీనియర్ నాయకులు. సురేష్. శివ. వినోద్ .మల్లేష్. శ్రీకాంత్. కళ్యాణ్ .అరుణ్. పాల్గొన్నారు.



## ఆశ కార్యకర్తలు పండుగకు పస్తులేనా...!

- లేప్రసిస్ సర్వే ఖాతాలో జమ చేయాలి.
- ఆశా కార్యకర్తల సంఘం జిల్లా అధ్యక్షులు కళావతి.

**వారధి న్యూస్,నాగర్ కర్నూలు బ్యూరో:** దసరా పండుగ అన్ని వర్గాలలో తెలంగాణ రాష్ట్రంలో పెద్ద పండుగ. సంసతి సాంప్రదాయాలకు ప్రతీక బతక మ్మ పండుగ ఈ రెండు పండుగలు పై ప్రధానంగా మహిళలు ఎన్నో ఆశలు పెట్టుకుంటారు. కానీ ఆశ కార్యకర్తలకు అందవలసిన డబ్బులు బ్యాంక్ ఖాతాలలో ప్రభుత్వం జమ చేయడం లేదు దీంతో ఆశా కార్యకర్తలు ఆశగా డబ్బుల కోసం ఎదురుచూ స్తున్నారు. ఆశా కార్యకర్తలు పండుగలకు పస్తులేనా అంటూ ఆందోళన చెందుతున్నారు. నాగర్ కర్నూల్ జిల్లాలో 27 ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల పరిధిలో 900 మంది ఆశా కార్యకర్తలు పని చేస్తున్నారు. వైద్య ఆరోగ్యశాఖలో ప్రభుత్వం ఏ పథకం తీసు కొచ్చిన ముందుగా సర్వే చేసేది ఆశా కార్యకర్తలే. చెంచు పంటలు ఏజెన్సీ గ్రామాలు గిరిజన తండాలు ఇంటింటికి తిరిగి కుటుంబాలు ఆరోగ్య సర్వేలు చేసేది ఆశ కార్యకర్తలు. వారు సేకరించిన సమాచా రాన్ని వైద్యులు ఉన్నత అధికారులకు పంపిస్తారు. 2022 23 సంవత్సరంలో సర్వే డబ్బులు బకాయిలు ఉన్నాయి. లెప్రసీ సర్వే రెండు విడతల చేశారు ఒక్కొ క్క ఆశా కార్యకర్తకు 1050 రూపాయలు చొప్పున తొమ్మిది లక్షల 45 వేల రూపాయలు చెల్లించవలసి ఉంది. ఏడాది గడుస్తున్నా నిధులు జామ కావడం లేదు. మళ్లీ అదనంగా పల్స్ పోలియో సర్వే, ఇంటింటి జరం సర్వే చేస్తున్నారని ఆశా కార్యకర్తలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. వైద్యారోగ్య శాఖ అధికా రులు పాలకులు ఆశ కార్యకర్తల సమస్యలను ఆర్థిక పరిస్థితులను దృష్టిలో పెట్టుకొని నిధులు విడుదల చేయాలని డిమాండ్ చేస్తున్నారు.




## అడవుల అభివృద్ధికి కృషి చేయాలి

- నేచర్ ఫ్రెండ్స్ ఎన్విరాన్మెంట్ డెవలప్మెంట్ సొసైటి

**వారధి న్యూస్,నాగర్ కర్నూలు బ్యూరో:** జాతీయ వన్యప్రాణి వారోత్సవాలు లలో భాగంగా హైదరాబాద్కు చెందిననేచర్ ఫ్రెండ్స్ ఎన్విరాన్మెం ట్ డెవలప్మెంట్ సొసైటి ఆధ్వర్యంలో అచ్చంపేట మండలం రంగాపూర్, బొమ్మనపల్లి గ్రామాలలో 1100 ముక్కలు నాటారు. ఈ సందర్భంగా ఎన్జీవో రోటరక్లబ్ జూబ్లీహిల్స్ మెంబ రాంప్రసాద్, పవన్ కుమార్ రెడ్డి లు మాట్లాడారు. పర్యావరణ పరిర క్షణ ప్రతి ఒక్కరి బాధ్యత అన్నారు. ప్రకృతిని మనం కాపాడితే మనల్ని పకృతి కచ్చితంగా కాపాడుతుం దన్నారు. మానవ మానగడకు ప్రధాన వనరు చెట్లు అని గుర్తు చేశారు. పండ్ల మొక్కలు రాగి, మర్రి, చింత ,జువ్వి నేరేడు, ఎలుక, చీమచింత ,మామిడి, సపోటా, బత్తాయి, దానిమ్మ ,మేడి చెట్టు తదితర చెట్లు నాటారు. ఈ చెట్ల వల్ల ప్రకృతి లోని పక్షులకు, కోతులకు ఆహార ఏర్పడుతుందని భవిష్యత్తును దృష్టిలో పెట్ట ఈ కార్య క్రమాన్ని చేయడం జరిగిందన్నారు. చెట్లు నేల పటు త్వాన్ని, భూసారాన్ని చక్కగా కాపాడతాయని, ప్రకృ తికి అందాలను చేకూర్చడంలోను, వ్యవసాయంలోను చెట్లు ప్రధాన పాత్ర పోషిస్తాయన్నారు. కార్యక్రమంలో బాలకృష్ణారెడ్డి, ప్రెసిడెంట్ జెట్టి రమేష్, వైస్ ప్రెసిడెంట్ నాగరాజు, జిల్లా సెక్రెటరీ శ్రీనివాస్, బండి విజయకు మార్,పాతలావత్ గణేష్, బాలాజీ బిచ్చ నాయక్ తది తరులు ఉన్నారు.



## విష సర్పాలపై పర్యాటకులకు అవగాహన సదస్సు

**వారధి న్యూస్, నాగర్ కర్నూల్ బ్యూరో:** అటవీ శాఖ వారోత్సవాల్లో భాగంగా అమ్రాబాద్ నల్లమల అడవి ప్రాంతంలో విష సర్పాల వల్ల జరిగే ప్రయోజనాల గురించి ప్రజలను, పర్యాటకులను చైతన్య పరచడం జరుగుతుందని అటవీ శాఖ ఫీల్డ్ డైరెక్టర్ రామ్మూర్తి తెలిపారు. జడ్చర్ల డిగ్రీ కళాశాల అధ్యాపకులు డా.స దాశివయ్య బృందంతో విశేషాలు వల్ల కలిగే ప్రయో జనాలు వాటి వల్ల మానవాళికి జరిగే మంచి గురించి చైతన్యం చేయడం జరుగుతుందని ఆయన తెలిపారు పాములు అన్ని విశేషాలు కావని భయం వల్లనే కొన్ని పాములను చంపడం జరుగుతుందని అలా చేయడం సరైన పద్ధతి కాదని స్నేక్ క్యాచర్ కు సమాచారం అందించి పాములను పట్టి సమీప అడవి ప్రాంతంలో వదిలేయాలని సూచించారు

విశ్వ వారధి
తెలుగు దిన పత్రిక
www.varadhinews.com



## మంత్రి జూపల్లి చేతులమీదుగా చేప పిల్లల పంపిణీ

**వారధి న్యూస్,నాగర్ కర్నూలు బ్యూరో:** జిల్లా మత్స్యశాఖ జిల్లా ఆధ్వర్యంలో సోమవారం రాష్ట్ర మంత్రి జూపల్లి కృష్ణారావు చేతుల మీదుగా జిల్లాలో ప్రారంభించనున్నట్లు మత్స్య శాఖ అధికారులు తెలిపారు. శ్రీవారి సముద్రం రిజర్వాయర్ వద్ద (సింగవటం) ఉదయం 9గంటలకు ప్రొహిబిషన్ మరియు ఎక్సైజ్ శాఖ మంత్రి శ్రీ జూపల్లి కృష్ణారావు ప్రారంభిస్తారని అదేవిధంగా నాగర్ కర్నూల్ నియోజక వర్గంలో నాగర్ కర్నూల్ ఎమ్మెల్యే కూచకుళ్ల రాజేశ్వర్ రెడ్డి మధ్యాహ్నం పాలెంలో పెంటోని చెరువు వద్ద చేప విత్తనాన్ని విడుదల చేయనున్నారు.



## సంబరంగా బతుకమ్మ వేడుకలు

- **ఆట పాటల తో మహిళలు నృత్యాలు**
- **ముఖ్యఅతిథిగా హాజరైన మేకల సారంగపాణి**

**వారధి న్యూస్, హైదరాబాద్ :** సికింద్రాబాద్ నియోజకవర్గంలో బిజెపి పార్టీ మహిళలు ఏర్పాటు చేసిన బతుకమ్మ సంబరాలలో సికింద్రాబాద్ మహంకాళి జిల్లా ప్రధాన కార్యదర్శి మేకల సారంగా పాణి ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో బతుకమ్మ పండుగ ప్రతి ఆడబిడ్డ ఆట,పాటలతో ఎంతో ఆనందంగా జరుపుకుంటారని ఈ సందర్భంగా తెలిపారు. పూలను దేవతగా కొలిచే ఆచారం మనం తెలంగాణ మహిళలకు ఉందని ఆయన అన్నారు. ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ మహిళల కోసం స్వయం ఉపాధి స్కీములు ప్రవేశపెట్టి, మహిళలను అన్ని రంగాలను అభివృద్ధి చెందే విధంగా ప్రోత్సహిస్తున్నారని ఈ సందర్భంగా గుర్తు చేశారు. తెలంగాణ రాష్ట్రం అభివృద్ధి చెందాలంటే బిజెపి ప్రభుత్వంతోనే సాధ్యమవుతుందని ఈ సందర్భంగా అన్నారు. ఈ కార్యక్రమంలో మహిళలు, బిజెపి నాయకులు పాల్గొన్నారు.



## పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం

**వారధి న్యూస్, షాద్ నగర్:** ప్రతి ఒక్కరి జీవితంలో స్నేహితుల పాత్ర కీలకం ఆట పాటలు, చిలిపి పనులు కష్టం, సుఖం ఇలా ఏదైనా కాని మన వెన్నంటే ఉండి నేనున్నాను అంటూ ధైర్యం చెప్పేదే ఒక స్నేహం.ఆనందం, బాల్యం, స్మృతులు, కరచాలనాలు, చెమ్మగిల్లిన కళ్ళతో అలింగనాలు గురువుల మందలింపులు తలుచుకుంటూ ఒకసారి వయస్సు మరచి పోయి చిన్న పిల్లల కేరింతలతో రాయల్ గార్డెన్స్ కోలాహలంగా మారింది. ఈ ప్రాంగణంలో అడుగు పెడుతూనే హోదాలను మరిచి ఒకరినొకరు ఆత్మీయంగా పలకరిస్తూ యోగ క్షేమాలు అడిగి తెలుసుకున్నారు. వివరాల్లోకి వెళితే షాద్ నగర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో 201013 విద్యా సంవత్సరంలో చదివిన పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం రాయల్ గార్డెన్ లో పండుగల మారింది.పదకొండు సంవ్సరాల తర్వాత ఎక్కడెక్కడికో వెళ్ళిన వారు కొందరు, ఎక్కడెక్కడో స్థిర పడిన వారు కొందరు, ఉద్యోగాల్లో కొందరు, సహ దర్మచరినిలుగా కొందరు, వివిధ స్థితుల్లో జీవిస్తూ తమ మిత్రులను కలవాలనే కలంపులో ఆనాటి విద్యార్థులైన కొంత మంది విద్యార్థులకు ఆలోచన కలిగింది. ఈ సమ్మేళనంలో తమ గురువుల బోధనలు తమ కుటుంబ పరిస్థితులు నాటి చిలిపి చేష్టలను క్రమశిక్షణ పేరుతో గురువుల దండనలు తలుచుకుంటూ సాగిన పూర్వ విద్యార్థుల ప్రసంగాలు ఆకట్టుకున్నాయి. ఈ సందర్భంగా పూర్వ విద్యార్థులు ఆడిన ఆటలు పాటలు అలరించాయి. వచ్చిన పూర్వ విద్యార్థులు ఆవరణలో పొద్దు పోయే వరకు గడిపి బరువెక్కిన హృదయాలతో ఎవరి గమ్య స్థానాలకు వారు కదిలారు. ఈ కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు పాల్గొన్నారు.



## జైనూర్‌లో అత్యాచారాన్ని గురై గాయపడ్డ ఆదివాసి మహిళ గాంధీ ఆసుపత్రి నుంచి డిశ్చార్జ్

- **మంత్రి సీతక్క స్వయంగా ఉండి సొంత గ్రామానికి పంపించింది**

**వారధి న్యూస్, హైదరాబాద్ :** కొమరం భీం జిల్లా, ఆసిఫాబాద్ , జైనూర్ లో ఆటో రిక్షా డ్రైవర్ దాడిలో తీవ్రంగా గాయపడి ,అత్యాచారనికి గురైన సంఘటన లో గాయపడ్డ ఆదివాసి మహిళను 40 రోజుల క్రితం సికింద్రాబాద్ గాంధీ హాస్పిటల్ లో చికిత్స కొరకు చేర్పించిన విషయం తెలిసినదే. గాయపడ్డ ఆదివాసి మహిళ కు గాంధీ ఆసుపత్రి లో మెరుగైన చికిత్స అందించడంతో ఆరోగ్య పరిస్థితి మెరుగుపడడంతో 40 రోజుల తర్వాత గాంధీ ఆసుపత్రి నుండి మంత్రి సీతక్క సమక్షం లో ఆమెను డిశ్చార్జ్ చేశారు. స్వయంగా మంత్రి సీతక్క గాంధీ ఆసుపత్రికి చేరుకొని ఆమె ఆరోగ్య పరిస్థితి తెలుసుకొని, మెరుగుపడడంతో ఆదివాసి మహిళను కొంత నగదును దుస్తులను అందజేసి ,తన సొంత గ్రామానికి పంపించారు. గాంధీ ఆస్పత్రి వైద్యులు, సిబ్బంది ఉన్నారు.






## జర్నలిస్టుల సంక్షేమం కోసం నిరంతరం పోరాడేది ఐజేయు సంఘం ఒక్కటే

- **ఆరోగ్యం, ఆవాసం, పిల్లల విద్య సాధించేవరకు పోరాటం**
- **ఏ పార్టీకి ప్రభుత్వానికి ఐజేయు అనుబంధం కాదు**
- **టి యు డబ్ల్యూ జె- ఐ జె యు రాష్ట్ర అధ్యక్షుడు విరహత్ అలీ**

**వారధి న్యూస్,నాగర్ కర్నూలు బ్యూరో:**జర్నలిస్టుల సంక్షేమం కోసం గడిచిన ఆరు దశాబ్దాలకు పైగా జర్నలిస్టుల సంక్షేమం కోసమే నిరంతరాయంగా పోరాటం చేసిన ఏకైక సంఘం టీయూడబ్ల్యూజే ఐజేయు సంఘం ఒకటేనని టి యు డబ్ల్యూ జె ఐ జె యు రాష్ట్ర అధ్యక్షుడు విరహత్ అలీ అన్నారు. ఆదివారం నాగర్ కర్నూల్ జిల్లా అచ్చంపేట నియోజకవర్గం స్థాయి పాత్రికేయుల ఆత్మీయ సమ్మేళన సమావేశం జిల్లా అధ్యక్షుడు సుదర్శన్ రెడ్డి అధ్యక్షతన జరిగిన సమావేశంలో ఆయన ముఖ్యఅతిథిగా ఆయన హాజరయ్యారు. ఈ సందర్భంగా పాత్రికేయులను ఉద్దేశించి ఆయన మాట్లాడుతూ తెలంగాణ ఉద్యమంలో పాల్గొన్న నల్లమల పాత్రికేయుల సాక్షిగా 33 జిల్లాల్లో నేడు టి యు డ్యూ డబ్ల్యూజేఐ జేయు యు సంఘంలో చేరేందుకు ఉత్సాహంగా ఉన్నారన్నారు. గత యూనియన్ ప్రస్తుతం అవసాన దశలో ఉంటూజీవశ్చంగా ఆ సంఘాన్ని ఎత్తేసే ఆలోచనలో ఉన్నారని గత ప్రభుత్వాల్లో కూడ ఐజెయూ భాగస్వామ్యం, పోరాట పటినిబద్ధతతో ఉన్న ఈ సంఘము గత 20 ప్రభుత్వాలను చూసిన ఘన చరిత్రకలదన్నారు. ఈ సంఘానికి 29 రాష్ట్రాల్లో యూనియన్లు అనుబంధం ఉండడం వేషం గర్వించిన దగ్గర విషయం అన్నారు. దేశంగర్వించదగ్గ విషయం అన్నారు. ఈ సంఘం ఏ పార్టీకీ అనుకూలం కాదని, జర్నలిస్ట్ సంక్షేమం కోసం మాత్రమే పోరాటం చేస్తుందన్నారు. ప్రభుత్వాలు జర్నలిస్టులకు ఇచ్చిన హామీలపై ఉమ్మడి రాష్ట్రం నుండి నేటి వరకు జర్నలిస్టు సంక్షేమం కై పోరాట చరిత్రగలదన్నారు. ప్రభుత్వాలు జర్నలిస్టుల ప్రాణాలు తీసుకున్నప్పుడు, అలాగే ఆనాడు మావోయిస్టులు సైతం పాత్రికేయులను పొట్టన పెట్టుకున్న సందర్భంగా కూడా ఈ సంఘం పై రెండు సందర్భాలలో వారి తీర్పు కు వ్యతిరేక పోరాటం చేసి మహిష్కరణ సంఘటన చోటు చేసుకోకుండా వ్యతిరేకంగా పోరాటం చేసి భవిష్యత్తులో అలాంటి సంఘటనలు చోటు చేసుకోకుండా పాత్రికేయుల పక్షాన నిలిచిన విషయాన్ని గుర్తు చేశారు.

**పాత్రికేయుల ప్రధాన డిమాండ్లు మూడే**

రాష్ట్రంలో ఉన్న పాత్రికేయుల డిమాండ్లు గొంతెమ్మ కోరికలు ఏమి కాదని ప్రధానంగా పాత్రికేయుల ఆరోగ్యం కోసం హెల్త్ కార్డు ద్వారా పది లక్షల వైద్య సదుపాయాలు అందించడం, పాత్రికేయుల దీర్ఘకాలిక సమస్య అయిన ఇండ్ల స్థలాల కేటాయింపు, పాత్రికేయుల పిల్లల విద్య అభ్యున్నతి కోసం ప్రభుత్వం ప్రత్యేకంగా జీవో విడుదల చేయించడమే లక్ష్యంగా సంఘం ముందుకు వెళుతుందన్నారు. దురదృష్టం కొద్దీ గత ప్రభుత్వంలో కేవలం 2 సం.రాలు మాత్రమే హెల్త్ కార్డు పనిచేసింది. వందల కోట్ల రూపాయలు కేసీఆర్ ప్రభుత్వం కార్పొరేట్ హాస్పిటలకు బకాయి పడ్డందున పాత్రికేయులకు కార్పొరేట్ హాస్పిటల్ ట్రీట్మెంట్ లభించడం లేదని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ఈ విషయంపై రాష్ట్ర ప్రెస్ అకాడమీ చైర్మన్ శ్రీనివాస్ రెడ్డి గత రెండు నెలల నుండి ప్రత్యేక కసరత్తు చేస్తున్నారని ఆ పరిణామం తుది దశకు చేరుకుందన్నారు. కరోనా సమయంలో రిపోర్టర్లకు నిమ్స్, గాంధీ లలో ట్రీట్మెంట్ ఇప్పించి కాపాడుకున్నా మనీ గుర్తు చేశారు. గత కరోనా నాటినుండి నేటి వరకు రాష్ట్రవ్యాప్తంగా 270 మంది జర్నలిస్టు చనిపోతే బషీర్బాగులో ఉపవాస దీక్షలతో పోరాటాలకు దిగామని గత ప్రభుత్వం అయినా కరుణించలేదని అప్పట్లో ప్రస్తుత ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సైతం వచ్చి మనకు సంఘీభావం తెలిపిన వ్యక్తి గానేడు సీఎం కావడం శుభ పరిణామం అని ప్రెస్ అకాడమీ చైర్మన్ ఆధ్వర్యంలో మన డిమాండ్ల సాధన సుసాధ్యం అవుతుందని లేనిపక్షంలో యూనియన్ ఆధ్వర్యంలో పాత్రికేయుల పక్షాన పోరాటం చేసేందుకు వెనుకాడే ప్రసక్తి లేదన్నారు. రానున్న దీపావళి నాటికి టీయూడబ్ల్యూజేఐజేయు రాష్ట్రస్థాయి ఆత్మీయ సమ్మేళనం నిర్వహించేందుకు కసరత్తు జరుగుతుందన్నారు. అక్రమాలకు తావు లేకుండా నిజాయితీగా పని చేసే వారికి అర్హులైన వారికి ఫలితాలు అందేలా యూనియన్ లో నిష్పక్షపాతంగా పనిచేసే వారు సైనికులుగా బాధ్యతగా పనిచేయాలని పిలుపునిచ్చారు. ఇప్పటికే పదివేల మంది గ్రామీణ స్థాయి విలేకరులకు సభ్యత్వం నమోదు అయ్యిందని గ్రామీణ స్థాయి విలేకరుల పునాదుల మీద యూనియన్ పతిష్ట కలిగిందన్నారు. చనిపోయిన లింగాల పాత్రికేయుడు రఘుపతి రాథోడ్ కుటుంబానికి నెలలోపు ప్రభుత్వం ద్వారా ఆర్థిక సాయం ఇప్పించడం తో పటు అతని భార్యకు నెల నెల పెన్షన్ వచ్చే విధంగా చర్యలు తీసుకోవడం జరుగుతుంది అని హామీ ఇచ్చారు. ఈ సమావేశంలో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మధు గౌడ్, రాష్ట్ర రాష్ట్ర కమిటీ సభ్యులు కార్ణయ్య, జిల్లా ప్రధాన కార్యదర్శి రాములు, శ్యాంసుందర్, వెంకట్ రెడ్డి, సాయిబాబా, శ్రీధర్, శ్రీనివాసరావు, లక్ష్మీపతి, రాజు, బాలరాజు, శంకర్ నాయక్, వెంకటయ్య, ప్రభాకర్, తాహెర్, రాఘవేందర్, రవి, నేనవత్ రాములు, శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.



## తెలంగాణ ఉద్యమకారుల ఫోరం రాష్ట్ర ఉపాధ్యక్షుడు గా "రొట్టెల రాంబాబు ముదిరాజ్

- **అమరుల కుటుంబానికి ప్రభుత్వం తగిన న్యాయం చేసే వరకు అండగా ఉంటాం**
- **ఉద్యమకారులకు ఆదుకునే వరకు మా పోరాటం ఆగదు**
- **రొట్టెల రాంబాబు ముదిరాజ్**

**వారధి న్యూస్, హైదరాబాద్ :** తెలంగాణ ఉద్యమకారుల పోరం రాష్ట్ర ఉద్యక్షుడిగా సికింద్రాబాద్ వారాసిగూడ కు చెందిన బి ఆర్ ఎస్ పార్టీ సీనియర్ నాయకుడు రొట్టెల రాంబాబు ముదిరాజ్ ను నియమించారు. ఈ సందర్భంగా తెలంగాణ ఉద్యమకారుల ఫోరం చైర్మన్ చీమ శ్రీనివాస్ నియామక పత్రాన్ని అందజేశారు. రాంబాబు ముదిరాజు మాట్లాడుతూ ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం ఏర్పాటు కోసం నాలుగు కోట్ల ప్రజలు ఐక్యత తో తెగించి కొట్లాడితే ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం ఏర్పడిందని ఈ సందర్భంగా గుర్తు చేశారు. ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర కోసం ఎంతో మంది అమరులు అయ్యారని , వారు త్యాగాల ఫలితమే తెలంగాణ రాష్ట్రం ఆవిర్భవించిందని ఈ సందర్భంగా వెల్లడించారు. తెగించి కొట్లాడిన ఉద్యమకారుల కోసం గత ప్రభుత్వము, ఇప్పుడున్న కాంగ్రెస్ ప్రభుత్వము ఏమి చేసింది లేదని ఆయన అన్నారు. ఎలాగైతే ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం కోసం ప్రాణాలకు తెగించి కొట్లాడామో, అదే విధంగా అమరులైన కుటుంబాలకు ప్రభుత్వం తగిన న్యాయం చేసే వరకు అండగా ఉంటామని తెలిపారు. ఉద్యమంలో పోలీసుల కేసులకు బెదరకుండా పోరాటం కోసం అడుగులు వేసిన ప్రతి ఉద్యమకారున్ని మా ఫోరంలో చేర్చి, ప్రభుత్వం ఉద్యమకారులకు తగిన గుర్తింపు వచ్చేవరకు మా పోరాటం ఆగదని ఈ సందర్భంగా రొట్టెల రాంబాబు ముదిరాజ్ హెచ్చరించారు.



## మినీ స్టేడియాన్ని అభివృద్ధి చేసి సెక్యూరిటీని ఏర్పాటు చెయ్యాలి

- **సంజయ్ నగర్ స్మశాన వాటికలో లైట్స్ మౌలిక సదుపాయాలు కల్పించాలి బూడిద గోపి**

**వారధి న్యూస్, జనగామ :** జనగామ పట్టణంలోని 16 వ వార్డు సంజయ్ నగర్ లో సీపీఎం పార్టీ ప్రదమ శాఖ మహాసభ జరిగింది. ఈ సభ సూచికంగా పార్టీ జెండా ఆవిష్కరణ చెయ్యడం జరిగింది. అనంతరం జరిగిన సభలో సిపిఎం పార్టీ జిల్లా కమిటీ సభ్యులు బూడిద గోపి పాల్గొని మాట్లాడుతూ.. సంజయ్ నగర్ లో మినీ స్టేడియం ఏర్పాటు చేశారు కానీ అభివృద్ధి కి ఆమడ దూరంలో ఉన్నదని అని ఆవేదన వ్యక్తం చేసారు. ఈ స్టేడియం లో యువత లో క్రీడలు వ్యాయామం దేహ దారుడ్యం పెంపొందించుకోవడం కోసం మినీస్త్రీయం వేదికగా అభివృద్ధి చెయ్యాలని కానీ అడ్డాగా తయారైందని అన్నారు. తక్షణమే పాలకులు మున్సిపాలిటీ అధికారులు మినిస్టర్ని అభివృద్ధి చేసి సెక్యూరిటీ పరమైన అంశాలు ఏర్పాటు చేసి,స్మశాన వాటికను సౌకర్యాలు కల్పించాలని డిమాండ్ చేశారు భవిష్యత్తులో ఈ ప్రాంత ప్రజలను సమీకరించి ఉద్యమాలు చెప్పడ్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమం లో. సిపిఎం జిల్లా కార్య దర్శి సభ్యులు బోట్ల శేఖర్, కోడిదాల అంజమ్మ, కుమ్మగౌని రాజు, పట్టణ కార్యదర్శి ప్రకాష్, బాల్నే వెంకటమల్లయ్య, లింగబండ సౌందర్య తదితరులు పాల్గొన్నారు





## నేడు అచ్చంపేట నల్లమల లో మంత్రి కొండా సురేఖ పర్యటన

- **కలెక్టర్ బాదావత్ సంతోష్**
- **ఏర్పాట్లను సమీక్షించిన అచ్చంపేట ఎమ్మెల్యే డాక్టర్ వంశీకృష్ణ**

**వారధి న్యూస్,నాగర్ కర్నూలు బ్యూరో:**రాష్ట్ర పర్యావరణ, అటవీ, దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ సోమవారం నాగర్ కర్నూల్ జిల్లా అచ్చంపేట నియోజకవర్గంలో పర్యటించనున్నారని జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ తెలిపారు. సోమవారం ఉదయం 12 గంటలకు హైదరాబాద్ బేగంపేట్ ఎయిర్ పోర్ట్ నుండి ప్రత్యేక హెలికాప్టర్లు బయలుదేరి 12 :50 గంటలకు అచ్చంపేట పట్టణంలోని ఎన్టీఆర్ స్టేడియానికి చేరుకుంటారని అనంతరం రోడ్డు మార్గాన శ్రీ ఉమామహేశ్వర దేవస్థానాన్ని చేరుకొని ప్రత్యేక పూజా కార్యక్రమంలో,దేవాదాయ నూతన పాలక మండలి ప్రమాణ స్వీకార కార్యక్రమంలో పాల్గొంటారు.అక్కడినుండి రోడ్డు మార్గాన అచ్చంపేటకు చేరుకొని భోజనానంతరం అచ్చంపేట పట్టణంలో ఏర్పాటు చేసిన వివిధ అభివృద్ధి కార్యక్రమాల్లో అచ్చంపేట శాసనసభ్యులు డాక్టర్ వంశీకృష్ణ తో కలిసి పాల్గొని, సాయంత్రం 4:20 గంటలకు హెలికాప్టర్ ద్వారా తిరిగి మెదక్ జిల్లా పర్యటనకు బయలుదేరి వెళ్తారని జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ తెలిపారు.

**మంత్రి పర్యటన ఏర్పాట్లను అన్వీసించిన ఎమ్మెల్యే వంశీకృష్ణ**

రాష్ట్ర దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ మొట్టమొదటిసారిగా సోమవారం అచ్చంపేట నియోజకవర్గం లో మంత్రి పర్యటించనున్న స్థలాలను చేపట్టబోయే కార్యక్రమాలను ఎమ్మెల్యే వంశీకృష్ణ ఆయా పనులను సమీక్షించారు. ఎన్టీఆర్ స్టేడియంలో యాలి ప్యాడ్ స్థలాన్ని పరిశీలించారు. అనంతరం ఉమామహేశ్వరం దేవాలయం సన్నిధిలో కొలువుదీరనున్న నూతన పాలకమండలి సమావేశం ప్రమాణస్వీకారం సభ స్థలాన్ని ఆయన పరిశీలించారు. మంత్రి పర్యటన సందర్భంగా ఎలాంటి ఇబ్బందులుతలెత్తి కుండా అన్ని సమకూర్చాలని సంబంధిత శాఖ అధికారులకు ఎమ్మెల్యే ఆదేశించారు. ఎమ్మెల్యే వెంట స్థానిక కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు ఉన్నారు.

6
సోమవారం,
07.10.2024

విశ్వ వారధి
తెలుగు దిన పత్రిక

www.varadhinews.com

GENERAL NEWS
జనరల్ న్యూస్

# కమ్యూనిస్టు ఉద్యమ స్ఫూర్తి ఎప్పటికీ నిలుస్తుంది

● రావుల చంద్రశేఖరరెడ్డి

**వారధి న్యూస్, మహబూబ్‌నగర్:**సమాజంలో కార్మికులు, కర్షకులు ఉన్నంత కాలం కమ్యూనిస్టు పార్టీ బతికే ఉంటుందని ఉమ్మడి మహబూబ్‌నగర్ కమ్యూనిస్టు నాయకురాలు ఎస్.ఎస్. లక్ష్మీదేవమ్మ సంస్మరణ సభలో రావుల చంద్రశేఖరరెడ్డి అన్నారు.లక్ష్మీదేవమ్మ ఎన్నో ఉద్యమాలు నిర్మించారని, వారి కుటుంబం చిన్ననాటి నుండి కమ్యూనిస్టు భావాలతో సమాజ సేవకు అంకితం అయ్యిందని తెలిపారు.కమ్యూనిస్టులు పదవులతో సంబంధం లేకుండా ప్రజాసేవే తమ ఏజెండాగా పని చేస్తారని, తన ఎన్నికల్లో వారి సహకారం మరువలేనిదని అభివర్ణించారు.పేద ప్రజల ఇండ్లు, స్థలాలు, అంగన్వాడీ, ఆశ వర్కర్స్ యూనియన్ల సమస్యలపై లక్ష్మీదేవమ్మ కృషి అభినందనీయం అని ఆయన కొనియాడారు. ఎస్.ఎస్. లక్ష్మీదేవమ్మ కి ఘనంగా నివాళులర్పిస్తూ, వారి స్ఫూర్తిని కొనసాగేలా ప్రతి కమ్యూనిస్టు కార్యకర్త కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో రావుల చంద్రశేఖరరెడ్డి వెంట జిల్లా మీడియా కన్వీనర్ నందిమల్ల అశోక్, ఉంగ్లం తిరుమల్ తదితరులు పాల్గొన్నారు.






## దేవీ నవరాత్రుల ఉత్సవాల్లో పాల్గొన్న ఏసిపి జైపాల్ రెడ్డి

**వారధి న్యూస్, హైదరాబాద్ :** బౌద్ధ నగర్ మధురానగర్ లోని బంగారు మైసమ్మ ఆలయంలో దేవి నవరాత్రి ఉత్సవాలు ఘనంగా జరుగుతున్నాయి. ఆదివారం అమ్మవారు అన్నపూర్ణాదేవిగా భక్తుల కు దర్శమిచ్చారు. ఈ సందర్భంగా చిలకలగూడా పోలీస్ స్టేషన్ ఏసీపి జైపాల్ రెడ్డి, ఇన్స్పెక్టర్ సైదులు, కర్ణాకర్ రెడ్డి అమ్మవారిని దర్శించుకొని పూజలు చేశారు. ఆలయ చైర్మన్ పవన్ కుమార్ గౌడ్ ,ప్రెసిడెంట్ బాల్ రెడ్డి ,కాలనీ మెంబర్స్ పాల్గొన్నారు.



## ఉప ఎన్నికలకు సిద్ధంగా ఉండాలని పిలుపు

● తాటి కొండ రాజయ్య

**వారధి న్యూస్, లింగాల ఘనపూర్ / జనగామ:** లింగాల ఘనపూర్ మండల కేంద్రంలోని, భ్రమరాంబ కన్వెన్షన్ పక్కన ఉన్న వ్యవసాయ క్షేత్రం వద్ద లింగాల ఘనపూర్ మండల BRS పార్టీ ముఖ్య నాయకులతో పార్టీ పునర్నిర్మాణంపై నిర్వహించిన సమావేశంలో తెలంగాణ రాష్ట్ర తొలి ఉప ముఖ్యమంత్రి, స్టేషన్ గనపూర్ మాజీ MLA తాటి కొండ రాజయ్య పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, స్టేషన్గనపూర్ నియోజకవర్గాన్ని గత పది సంవత్సరాలుగా బాగా అభివృద్ధి చేశామని, కానీ కడియం శ్రీహరి మోసపూరిత చర్యల కారణంగా గత ఎన్నికల్లో BRS పార్టీ టికెట్ రాలేదని వివరించారు. అయినప్పటికీ, కేసీఆర్ ఇచ్చిన మాట ప్రకారం ప్రతి ఒక్క BRS కార్యకర్త కడియం శ్రీహరి గెలుపు కోసం అహర్నిశలు కష్టపడి పని చేశారని పేర్కొన్నారు.అయితే, కడియం శ్రీహరి స్వార్థం కోసం పార్టీ మారి, కార్యకర్తలను మోసం చేశారని రాజయ్య విమర్శించారు. ఇప్పుడు పార్టీ పీరాయింపుల చట్టం ప్రకారం మళ్ళీ ఉప ఎన్నికలు జరిగే అవకాశం ఉందని, రాబోయే ఉప ఎన్నికల్లో కడియం శ్రీహరి చేసిన మోసానికి గుణపాఠం చెప్పే సమయం ఆసన్నమైందని అన్నారు.కాబట్టి, ప్రతి BRS కార్యకర్త పార్టీ పునర్నిర్మాణానికి కృషి చేసి కడియం శ్రీహరికి బుద్ధి చెప్పాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో లింగాల ఘనపూర్ మండల ముఖ్య నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు



## పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం

**వారధి న్యూస్, దోమ:** దోమ మండల పరిధిలోని బొంపల్లి గ్రామ హైస్కూల్ 20092010 సంవత్సరంలో పదో తరగతి చదివిన పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం ఆదివారం ఘనంగా జరిగింది. ఎన్నో ఏళ్ల తరువాత కలుసుకున్న పూర్వ విద్యార్థులు, హైస్కూల్ ప్రాంగణంలో ఈ సమ్మేళనాన్ని వైభవంగా నిర్వహించారు.విద్యాబుద్ధులు నేర్పిన తమ గురువులకు పూల వర్షం కురిపిస్తూ వారిని ఆత్మీయంగా స్వాగతం పలికారు. ఆత్మీయ పలకరింపుల తర్వాత చిన్ననాటి మధుర స్మృతులను గుర్తు చేసుకున్నారు. పూర్వ విద్యార్థులు, తమ గురువులను శాలువాలతో సత్కరించి, జ్ఞాపికలను అందజేశారు. ఆ తర్వాత సహపంక్తి భోజనాలు చేసి, స్నేహభావంతో రోజంతా ఉత్సాహంగా గడిపారు.ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు అబ్దుల్ రహ్మాన్, ఉపాధ్యాయినీలు నర్సమ్మ, పద్మ, ఉపాధ్యాయులు వెంకటయ్య, పాండు వీరేశం, పూర్వ విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## మెదక్ జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్‌గా సుహాసిని రెడ్డి



**వారధి న్యూస్, మెదక్:**మెదక్ జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్‌గా చిలుముల సుహాసిని రెడ్డిని నియమిస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. సుహాసిని రెడ్డి గత మూడు దశాబ్దాలుగా ప్రజాసేవలో కొనసాగుతున్నారు. కౌడిపల్లి కి చెందిన సుహాసిని రెడ్డి సిపిఐ నేత, మాజీ ఎమ్మెల్యే విట్టల్ రెడ్డి కోడలు.సిపిఐ పార్టీలో ఉండి, తెలంగాణ సాధన కోసం 2001లో టీఆర్ఎస్‌లో చేరి, కౌడిపల్లి ఎంపిపి అధ్యక్షురాలిగా పనిచేశారు.గడిచిన ఎన్నికల్లో ఆమె కుమారుడు శేష సాయి రెడ్డి చిలిపిచెడ్ జెడ్పిటీసిగా గెలిచినప్పటికీ కొద్ది రోజులకే రాజీనామా చేశారు. 2023 అసెంబ్లీ ఎన్నికల ముందు తన కొడుకుతో కలిసి సుహాసిని రెడ్డి బీఆర్ఎస్‌కు రాజీనామా చేసి రేవంత్ రెడ్డి సమక్షంలో కాంగ్రెస్‌లో చేరారు.సుహాసిని రెడ్డి ఉన్నత విద్యావేత్తగా ఎం.ఎ, బీ.ఎడ్ చదివారు. ఆమె 19922001 మధ్య సిపిఐ మెదక్ జిల్లా మహిళా అధ్యక్షురాలిగా, 20012009 వరకు టీఆర్ఎస్ తరపున మెదక్ జిల్లా మహిళా అధ్యక్షురాలిగా పనిచేశారు.



## రాష్ట్రీయ స్వయంసేవక్ సంఘ్ దసరా ఉత్సవం రూట్

**వారధి న్యూస్, భువనగిరి:** రాష్ట్రీయ స్వయంసేవక్ సంఘ్ పథ పంచలన్, దసరా ఉత్సవం రూట్ మార్చ్ కార్యక్రమాన్ని ఆదివారం పట్టణంలో నిర్వహించారు. ఈ కార్యక్రమం పదసంచాలన్ నుండి ప్రారంభమైంది, స్థానిక వీర సావర్కర్ చౌరస్తా నుంచి నల్గొండ చౌరస్తా, ఆజాద్ రోడ్డు మీదుగా జూనియర్ కళాశాల మైదానం వరకు కొనసాగింది.

**దసరా ఉత్సవం**

అనంతరం, కళాశాల మైదానంలో "దసరా" ఉత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా డాక్టర్ హిరేకార్ శివ కుమార్ హాజరై, ఆర్ ఎస్ ఎస్ 100 వంద సంవత్సరాలకు అడుగు పెట్టిన సందర్భంగా శుభాకాంక్షలు తెలిపారు.ఆర్ ఎస్ ఎస్ సంస్థ గొప్ప దేశభక్తులు కలిగి ఉన్నది, అనేక సేవా కార్యక్రమాలను నిర్వహిస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో అంజనేయులు, బిక్షపతి, గణేష్, వంగేట విజయ్, అరణ్ తదితరులు పాల్గొన్నారు.



## కేరళ వెళ్లి గురువులకు సన్మానం

**వారధి న్యూస్, మెదక్:**మెదక్ పట్టణంలోని వివేకానంద పబ్లిక్ స్కూల్ 199293 సంవత్సరం విద్యార్థులు తమకు పాఠాలు బోధించిన ఉపాధ్యాయులను కేరళ రాష్ట్రానికి వెళ్లి ఘనంగా సన్మానించారు. గతంలో, కేరళ రాష్ట్రం నుంచి మెదక్ వివేకానంద పబ్లిక్ స్కూల్ లో విద్యార్థులకు బోధించడానికి వచ్చిన ఉపాధ్యాయులను గుర్తించి, వారికి ఆశీర్వాదం తీసుకోవడమే లక్ష్యంగా ఈ ప్రత్యేక కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో అప్పటి ఉపాధ్యాయులు జమీల, శ్యామల, రాధిక, విద్యార్థులు మెడిశెట్టి శంకర్, మేడి సతీష్ రావు, రవికుమార్, మేఘన, రాజు, భైరేష్, సాయి శ్యామ్ పాల్గొన్నారు.




## కమ్యూనిస్టు ఉద్యమ స్ఫూర్తి ఎప్పటికీ నిలుస్తుంది

- రావుల చంద్రశేఖరరెడ్డి

**వారధి న్యూస్, మహబూబ్‌నగర్:** సమాజంలో కార్మికులు, కర్షకులు ఉన్నంత కాలం కమ్యూనిస్టు పార్టీ బతికే ఉంటుందని ఉమ్మడి మహబూబ్‌నగర్ కమ్యూనిస్టు నాయకురాలు ఎస్.ఎస్. లక్ష్మీదేవమ్మ సంస్మరణ సభలో రావుల చంద్రశేఖరరెడ్డి అన్నారు.లక్ష్మీదేవమ్మ ఎన్నో ఉద్యమాలు నిర్మించారని, వారి కుటుంబం చిన్ననాటి నుండి కమ్యూనిస్టు భావాలతో సమాజ సేవకు అంకితం అయ్యిందని తెలిపారు. కమ్యూనిస్టులు పదవులతో సంబంధం లేకుండా ప్రజాసేవే తమ ఏజెండాగా పని చేస్తారని, తన ఎన్నికల్లో వారి సహకారం మరువలేనిదని అభివర్ణించారు.
పేద ప్రజల ఇండ్లు, స్థలాలు, అంగన్వాడీ, ఆశ వర్కర్స్ యూనియన్ల సమస్యలపై లక్ష్మీదేవమ్మ కృషి అభినందనీయం అని ఆయన కొనియాడారు. ఎస్.ఎస్. లక్ష్మీదేవమ్మ కి ఘనంగా నివాళులర్పిస్తూ, వారి స్ఫూర్తిని కొనసాగేలా ప్రతి కమ్యూనిస్టు కార్యకర్త కృషి చేయాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో రావుల చంద్రశేఖరరెడ్డి వెంట జిల్లా మీడియా కన్వీనర్ నందిమల్ల అశోక్, ఉంగ్లం తిరుమల్ తదితరులు పాల్గొన్నారు.

## దేవీ శరన్నవరాత్రి ఉత్సవాల్లో 4వ రోజు లలితా దేవి అలంకరణ

**వారధి న్యూస్, పెబ్బేరు:** పెబ్బేరు ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో దేవీ శరన్నవరాత్రి ఉత్సవాల సందర్భంగా, పెబ్బేరు పట్టణంలోని శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి ఆలయంలో అమ్మవారు 4వ రోజు ఆదివారం లలితా దేవి అలంకరణలో భక్తులకు దర్శనమిచ్చారు.ఈ సందర్భంగా ఆలయ పూజారి కిట్టుస్వామి అమ్మవారికి అభిషేకాలు, ప్రత్యేక పూజలు నిర్వహించి భక్తులకు తీర్థప్రసాదాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య సంఘం సభ్యులు పాల్గొన్నారు.





## రాక్ టౌన్ కాలనీ రెసిడెంట్స్ వెల్ఫేర్ సొసైటీ సర్వసభ్య సమావేశం

**వారధి న్యూస్, హైదరాబాద్:**ఎల్బీనగర్ నియోజకవర్గంలో అభివృద్ధి చెందుతున్న ఆదర్శ కాలనీగా పరిగణించే రాక్ టౌన్ కాలనీ రెసిడెంట్స్ వెల్ఫేర్ సొసైటీ సర్వసభ్య సమావేశం ఆదివారం సొసైటీ కార్యాలయం ప్రాంగణంలో జరిగింది.సొసైటీ అధ్యక్షుడు ఎర్ర వినోద్ రెడ్డి అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో, ఉపాధ్యక్షుడు మణిపాల్ రెడ్డి, సంయుక్త కార్యదర్శి సూర్యనారాయణ, కోశాధికారి నాగరాజు, సలహాదారులు మోహన్ రెడ్డి, సంజీవరెడ్డి తదితరులు మాట్లాడారు.కాలనీ సమస్యలు, సొసైటీ పని తీరుపై చర్చలుసభలో పలువురు సొసైటీ కార్యవర్గ సభ్యులు, సాధారణ సభ్యులు కాలనీ సమస్యలు మరియు సొసైటీ పని తీరుపై పలు సూచనలు చేశారు.ఈ సందర్భంగా కాలనీ పెద్దలు స్వాతంత్ర్య సమరయోధుడు, రిటైర్డ్ డిఎస్పీ చంద్రప్రకాష్, సొసైటీ సభ్యుడైన సీనియర్ జర్నలిస్టు, తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్స్ ఫెడరేషన్ రాష్ట్ర అధ్యక్షుడు మహానది పత్రిక ఎడిటర్ మామిడి సోమయ్యను ఘనంగా సన్మానించారు.అదే విధంగా, కాలనీకి సేవలందించిన వివిధ ప్రభుత్వ శాఖల సిబ్బందిని కూడా సన్మానించి, దుస్తులు అందజేశారు. వాటర్ వర్క్స్ మేనేజర్ ప్రేమ్ కుమార్, లైన్స్ ఇన్స్పెక్టర్ సత్యనారాయణ, సివరేజ్ బోర్డు జేటీవో అంజిరెడ్డి, హుస్సేన్, ఎలక్ట్రిసిటీ ఆటోనగర్ ఏఈ దిలీప్, బండ్లగూడ అసిస్టెంట్ లైన్ మెన్ ఐలేష్, శానిటేషన్ జవాన్ లక్ష్మయ్య, ఎస్ ఎఫ్ఐ కుమార్, స్వీపర్స్ డేవిడ్, మేరీ, స్వప్న, మరియమ్మ, బాలమ్మ, ఈరమ్మ, భాగ్య, జీహెచ్ ఎంసీ ఎలక్ట్రికల్ మెయింటనెన్స్ రమేష్, అశోక్ లను సమావేశానికి ఆహ్వానించి సన్మానించారు.సన్మాన గ్రహీతలు మాట్లాడుతూ, "రాక్ టౌన్ కాలనీకి సర్వీస్ చేస్తున్నందుకు మమ్మలందరిని గుర్తించి సొసైటీ సభ్యులందరి ముందు సత్కరించినందుకు చాలా సంతోషంగా ఉందని" ఆనందం వ్యక్తం చేశారు.ఈ సమావేశంలో మాజీ అధ్యక్షులు మాధవ రెడ్డి, రాంరెడ్డి, సుదర్శన్ రెడ్డి, మాజీ ఉపాధ్యక్షులు కొండల్ రెడ్డి, నవీన్, రాంచంద్రా రెడ్డి, జైపాల్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



## దేవీ నవరాత్రి ఉత్సవంలో ఈటెల రాజేందర్ ప్రత్యేక పూజలు

**వారధి న్యూస్, కూకట్ పల్లి:**దేవీ నవరాత్రి ఉత్సవాలలో భాగంగా కూకట్ పల్లి దయార్ గూడలో ఉన్న శ్రీ నల్లపోచమ్మ ఆలయ ప్రాంగణంలో, మల్కాజ్ గిరి పార్లమెంట్ సభ్యులు ఈటెల రాజేందర్ ఆదివారం ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ సందర్భంగా, కమిటీ సభ్యులు ఈటెల రాజేందర్‌ను ఘనంగా సన్మానించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ, "అమ్మవారి చల్లని ఆశీస్సులతో ప్రజలందరూ సుఖ సంతోషాలతో, ఆయురారోగ్యాలతో చల్లగా ఉండాలని అమ్మవారిని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నాను" అన్నారు.ఈ కార్యక్రమంలో మేడ్చల్ జిల్లా అధ్యక్షులు ఎస్. మల్లారెడ్డి, కూకట్ పల్లి బిజెపి అసెంబ్లీ ఇంచార్జ్ మాధవరం కాంతారావు, ఫతేనగర్ డివిజన్ మాజీ కార్పొరేటర్ కృష్ణ గౌడ్, డివిజన్ అధ్యక్షులు అనంత నాగరాజు, స్థానిక బిజెపి నాయకులు, కార్యకర్తలు, మరియు దయార్ గూడ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ సంఘం సభ్యులు తదితరులు పాల్గొన్నారు.



## మునుగోడు పర్యటనలో నాంపల్లి ముఖ్య కార్యకర్తల సమావేశం

**వారధి న్యూస్,మునుగోడు :**మునుగోడు నియోజకవర్గం పర్యటనలో భాగంగా ఆదివారం నాంపల్లి మండలంలో ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించబడింది. ఈ సమావేశంలో మండల పరిధిలోని భూ సమస్యలు, వ్యక్తిగత సమస్యలను ఆయా గ్రామాల కార్యకర్తల ద్వారా అడిగి తెలుసుకొని వాటికి తగిన పరిష్కారాలను వెంటనే ఆయా శాఖల ద్వారా అందిస్తామంటూ హామీ ఇచ్చారు.త్వరలోనే నియోజకవర్గంలోని మండలాల్లో, మండల స్థాయి అధికారులతో ముఖ్య నాయకులు, కార్యకర్తల సమావేశం ఏర్పాటు చేసి సమస్యలను తెలుసుకుని వాటిని పరిష్కరించుటకు కృషి చేస్తామని తెలిపారు. ముఖ్యంగా గ్రామాల్లో బెల్ట్ షాపులను పూర్తిగా నిషేధించేందుకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని సూచించారు.అంతేకాకుండా, ఇప్పటివరకు మండల స్థాయిలో బెల్ట్ షాపులు నిర్వహించినవారిపై ఎన్ని కేసులు నమోదయ్యాయని, ప్రస్తుత పరిస్థితి ఏ విధంగా ఉందని స్థానిక ఎస్సైని అడిగి తెలుసుకున్నారు. ఇకపై ఎవరైనా బెల్ట్ షాపులు నిర్వహించినట్లయితే కఠిన చర్యలు తీసుకుంటామని తెలిపారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షుడు కత్తి రవీందర్ రెడ్డి, రాష్ట్ర నాయకులు మారగోని రవి, నాంపల్లి మాజీ జడ్ పి టి సి ఎలుగోటి వెంకటేశ్వర రెడ్డి, మాజీ ఎంపీపీ పూల వెంకటయ్య, జిల్లా సీనియర్ నాయకులు రఘుపతి రెడ్డి, పెద్దిరెడ్డి సంజీవరెడ్డి, మాజీ సర్పంచులు, ఎంపీటీసీలు మరియు ఇతర ముఖ్య నాయకులు, కార్యకర్తలు, అభిమానులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

విశ్వ వారధి
తెలుగు దిన పత్రిక

www.varadhinews.com



# గెట్ రెడీ



రామ్ చరణ్, శంకర్ కాంబినేషన్ లో వస్తున్న మూవీ గేమ్ ఛేంజర్. ఓ వైపు సినిమా షూటింగ్ జరుగుతుండగా మరోవైపు సినిమాపై అంచనాలు పెంచుతో ఒక్కోపాటను విడుదల చేస్తూ ఫ్యాన్స్ లో జోష్ నింపుతోంది. ఇప్పటికే రెండు పాటలు విడుదల చేసిన మూవీ టీం త్వరలో మూడో సాంగ్ రిలీజ్ చేయనున్నట్లు తెలుస్తోంది. మూడో సాంగ్ రామ్ చరణ్, అంజలి మధ్య వస్తోందట. ఈ సాంగ్ ఫ్లాష్ బ్యాక్ ఎపిసోడ్ లో ఉంటుందని టాక్ వినిపిస్తోంది. ఈ సాంగ్ ఎప్పుడు రిలీజ్ అనేది అధికారికంగా ప్రకటించకపోయినా దసరాకు వచ్చే ఛాన్స్ ఉందని తెలుస్తోంది.

# 'అప్పుడో ఇప్పుడో ఎప్పుడో' ఫస్ట్ లుక్ రిలీజ్



కార్తికేయ 2 చిత్రంతో నేషనల్ రేంజ్ పాపులారిటీని సంపాదించుకున్న హీరో నిఖిల్ ఇప్పుడు పలు క్రేజీ ప్రాజెక్ట్స్ తో బిజీగా ఉంటోన్న సంగతి తెలిసిందే. అందులో భాగంగా నిఖిల్ కథానాయకుడిగా వైవిధ్యమైన సినిమాలతో తనదైన గుర్తింపు సంపాదించుకున్న దర్శకుడు సుధీర్ వర్మ దర్శకత్వంలో ఓ యాక్షన్ ఎంటర్‌టైనర్ రూపొందుతోంది. బ్లాక్ బస్టర్ చిత్రాలు స్వామి రారా, కేశవ తర్వాత వీరిద్దరి కాంబోలో రాబోతున్న సినిమా కావటం విశేషం. ప్రముఖ నిర్మాణ సంస్థ శ్రీ వెంకటేశ్వర సినీ చిత్ర ఎల్ఎల్‌పి తమ 32 వ చిత్రంగా దీన్ని రూపొందిస్తోంది. ఎన్నో బ్లాక్ బస్టర్ చిత్రాలను అందించిన సీనియర్ నిర్మాత బి.వి.ఎస్.ఎన్.ప్రసాద్ దీన్ని నిర్మిస్తున్నారు. ఈ చిత్రానికి 'అప్పుడో ఇప్పుడో ఎప్పుడో' అనే టైటిల్‌ను ఖరారు చేస్తూ మేకర్స్ ఫస్ట్ లుక్‌ను విడుదల చేశారు. కారుకు సంబంధించిన అంశాలను ఇందులో ఉన్నాయని తెలుస్తుంది. ఫస్ట్ లుక్‌ను గమనిస్తే హీరో నిఖిల్, హీరోయిన్ రుక్మిణి వసంత్ నడుస్తూ వస్తున్నారు. నిఖిల్ స్టైలిష్ లుక్‌ను ఉంటే, రుక్మిణి వసంత్ గ్లామర్‌తో ఆకట్టుకుంటున్నారు. ఫస్ట్ లుక్ సినిమాపై ఆసక్తిని మరింత పెంచింది. స్వామిరారా, కేశవ వంటి సక్సెస్‌ఫుల్ చిత్రాల తర్వాత నిఖిల్, సుధీర్ వర్మ కలయికలో రాబోతున్న సినిమా కావటంతో ఆడియెన్స్ సినిమా కోసం ఆసక్తిగా ఎదురు చూస్తున్నారు. ఈ హిట్ కాంబోలో రాబోతున్న మూడో సినిమా కావటంతో సినిమాపై మంచి ఎక్స్‌పెక్టేషన్స్ క్రియేట్ అయ్యాయి. 'అప్పడో ఇప్పడో ఎప్పడో'తో ఈ కాంబో హ్యాట్రిక్ హిట్ కొట్టటానికి సంసిద్ధమయ్యారు. ఈ సినిమా దీపావళి కానుకగా రిలీజ్ కు సిద్ధం కానుంది.

# శ్రీనువైట్ల నుంచి చాలా నేర్చుకున్నా



గోపీచంద్, కావ్యథాపర్ జంటగా డైనమిక్ దర్శకుడు శ్రీను వైట్ల కాంబినేషన్ లో వస్తున్న చిత్రం విశ్వం. పీపుల్ మీడియా ఫ్యాక్టరీ, చిత్రాలయం స్టూడియోస్ సంయుక్తంగా నిర్మించాయి. వేణు దోనేపూడి, టిజి విశ్వ ప్రసాద్ నిర్మించిన ఈ సినిమా ఈనెల 11న థియేటర్ లో విడుదల కాబోతుంది. ఈ సందర్భంగా కావ్యథాపర్ విలేకరుల సమావేశంలో విశ్వం గురించి పలు విషయాలు తెలియజేశారు. విశ్వంలో నా పాత్ర చాలా కొత్తగా వుంటుంది. విశ్వంలో అన్నీ వైవిధ్యంగా వుంటాయి. మల్టీపుల్ లొకేషన్స్, నటీనటులు. దాదాపు 16 మంది కమేడియన్స్ ఇందులో వున్నారు. టీజర్ లో చూసినట్లు వెన్నెల కిశోర్, విటి గణేష్ వంటివారు ఇందులో నటించారు. టెక్నికల్ గా చైతన్య భరద్వాజ సంగీతం బాగుంది. పాటలు ఇప్పటికే బిగ్ హిట్ అయ్యాయి. నా కేరెక్టరే భిన్నంగా డిజైన్ చేశారు. దర్శకుడు శ్రీనువైట్ల గారు సన్నివేశపరంగా సీన్స్ చెప్పి నాచేత చేయించడం అనేది పెద్ద చాలెంజింగ్ అనిపించింది. ఆయన అన్ని విషయాల్లో ఫర్ ఫెక్ట్ గా వుంటారు. సిట్యువేషన్ పరంగా సన్నివేశాన్ని వివరించే విధానంలో కొత్తదనం చూపారు. నాది చాలా స్టయిలిష్ కేరెక్టర్. నేను కాస్ట్యూమ్స్ డిజైనర్ గా ఇందులో చేశాను. మోడ్రన్ గా వుండే నేటి ట్రెండ్ కు తగిన అమ్మాయిని. కనుకనే కాస్ట్యూమ్స్ పరంగా చాలా కేర్ తీసుకోవాల్సి వచ్చింది. నాకున్న ఐడియాతోనూ, కాస్ట్యూమ్స్ డిజైనర్ ఐడియాకి తోడు శ్రీనువైట్ల గారి ఐడియాతో కాస్ట్యూమ్స్ ధరించాను. ముందుగా చిత్రాలయ బేనర్ సినిమా చేసింది. ఆ తర్వాత పీపుల్స్ మీడియా కలవడంతో రేంజ్ పెరిగింది. నిర్మాణవిలువలు చాలా హైలో వున్నాయి. వారు చాలా కేర్ తీసుకున్నారు. హిమాచల్, మనాలి వంటి చోట్ల మంచు ప్రాంతాల్లో వర్క్ చేయడం చాలా కష్టం. అంత కష్టమైన ప్రాంతాల్లో చాలా ప్రికాషన్స్ తీసుకునేలా వారు సహకరించారు. చాలా మంది టీమ్ ను అక్కడి వచ్చేలా చేసి సినిమా బాగా వచ్చేలా చేశారు. రిచ్ నెస్ రేపు సినిమాలో కనిపిస్తుంది. నేను చాలా ఫాస్ట్ గా జోవియల్ గా వుంటాను. గోపీచంద్ గారు చాలా కామ్ గా వుంటారు. సెట్లో చాలా సైలెంట్. తన పనేదో తాను చేసుకుంటారు. అందుకు భిన్నమైన కారెక్టర్ నాది. అందుకే ఆయన్నుంచి చాలా నేర్చుకున్నా. మాడ్యులేషన్ పరంగా నైతే, సిస్టమాటిక్ విషయాలన్నీగ్రహించాను. ఒకరకంగా తెలుగుకూడా నేర్చుకున్నా.